ప్రజాశక్తి

బుధవారం 13 నవంబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ఎగసిపడుతున్న అలలు

- అల్పపీడనం ప్రభావంతో వేటను నిలిపేసిన మత్స్యకారులు
- పలు చోట్ల మోస్తరు వర్షం



పాకలలో ఉధృతంగా అలలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో సోమవారం రాత్రి నుంచి వర్షాలు మొదలయ్యాయి. మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు పలు చోట్ల వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. జరుగుమల్లిలో 22.4 మి.మీ.లు, టంగుటూరు 22 మి.మీ.లు, పొన్నలూరులో 16.4, శింగరాయకొండలో 16, ఒంగోలులో 12.8, కొత్తపట్నంలో 9.2, పామూరులో 2.2 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. బంగాళాఖాతం ఏర్పడిన అల్పపీడనం చెన్నై ప్రాంతంలో పుట్టడంతో సముద్ర తీరంలో కల్లోలంగా ఉంది. అల్పపీడన ప్రభావం కారణంగా సముద్రపు అలలు ఎగిసిపడుతున్నాయి. సముద్రంలో అలలు ఉధృతంగా ఉండటంతో పాటు ఉదయం నుంచి వర్షం రావడంతో పాకల, ఉళ్లపాలెం గ్రామానికి చెందిన మత్స్యకారులు ఎవరూ సముద్రంలో వేటకు వెళ్లలేదు. తుపాను హెచ్చరిక నేపథ్యంలో బుధ, గురువారాలు కూడా భారీ వర్షాలు ఉంటాయని ప్రకటించడంతో మత్స్యకారులందరూ బోట్లను ఒడ్డుకు చేర్చుకొని ఉన్నారు. తుపాను ప్రభావం కారణంగా సముద్రంలో అలల తాకిడి ఉధృతంగా కనిపించింది.

ఎల్ఐసి పరిరక్షణకు

ఫిబ్రవరి 11న చలో పార్లమెంట్

ఆలిండియా వర్కింగ్ ప్రెసిడెంట్ యల్.మంజునాథ్

5లో

'వెలిగొండ' ప్రాజెక్టు

కాంట్రాక్టర్ల కోసమా.?

- 28 ఏళ్లు దాటినా.. నిర్మాణంలో ఉండటం సిగ్గుచేటు..
- విశాల ఉద్యమంతో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం..
- ఉద్యమంలో ప్రజలు కలిసి రావాలి..
- సిపిఎం ప్రజాపోరు సదస్సులో పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు

మాట్లాడుతున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల, మార్కాపురం

'పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు' నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని చూస్తే... ప్రజల కోసం కాదని... కాంట్రాక్టర్ల లబ్ధి కోసమేనని అర్థమవుతోందని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు విమర్శించారు. నాలుగేళ్లలో పూర్తవ్వాల్సిన ప్రాజెక్టు పనులు మూడు దశాబ్దాలు కావస్తున్నా ఇంకా నిర్మాణంలో ఉండటం సిగ్గు చేటన్నారు. మంగళవారం నాడు ఆయన పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వర్లు, జిల్లా నేతలతో కలిసి ప్రాజెక్టులో కీలకమైన రెండు సొరంగాలను సందర్శించారు. సొరంగాల నుంచి నీటిని రిజర్వాయర్‌కు చేర్చే ప్రధాన కాలువనూ పరిశీలించారు. ప్రస్తుతం పనులు జరిగిన తీరును గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక ప్రెస్ క్లబ్‌లో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.సోమయ్య అధ్యక్షతన సిపిఎం ప్రజాపోరు ▶ 3లో

వెలిగొండ ప్రాజెక్టును పరిశీలిస్తున్న బివి.రాఘవులు, సిపిఎం నేతలు

బడ్జెట్‌లో చేనేతలకు రిక్తహస్తం

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలు బుట్టదాఖలు
- హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలుకు కూడా నిధులు కేటాయించని కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కూటమి ప్రభుత్వం శాసనసభ సమావేశాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్ చేనేత వర్గాలను ఆందోళనకు గురిచేస్తోంది. దీర్ఘకాలంగా చేనేత పరిశ్రమలో నెలకొన్న సంక్షోభం వల్ల చేతినిండా పనిలేక నేతన్నలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ రోజురోజుకూ పెరుగుతున్న రుణభారంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్న పరిస్థితి ఉంది. ఈ నేపథ్యంలో గత ఎన్నికల్లో చేనేతలకు ఇచ్చిన హామీలు అమలవుతాయని పేద చేనేత కుటుంబాలు భావించారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన ఎన్నికల హామీలు చేనేత రంగానికి దోహదపడతాయని ఆశ పడ్డారు. కొత్త ప్రభుత్వం నేత కార్మికుల ఉపాధిని కాపాడుతుందన్న ఆశతో కూటమి ప్రభుత్వం విజయానికి దోహదపడ్డారు. మొన్నటి వరకు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు అనేక సందర్భాలలో చేనేత కార్మికుల ఆత్మహత్యలకు వైసీపీ ప్రభుత్వమే కారణమని చెప్పడమే గాక, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘమైన తెలుగునాడు చేనేత కార్మిక సంఘం, ఇతర వత్తి సంఘాల వారితో కలిసి వైయస్సార్ నేతన్న నేస్తం పథకాన్ని చేనేతలకే గాక, ఇతర ఉపవత్తుల వారికి కూడా అందించాలని, అందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఈ విషయాన్ని మరిచిపోయి బడ్జెట్‌లో చేనేతలకు మొండి చేయి చూపారని నేతన్నలు అంటున్నారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్‌లో ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు నూలు సబ్సిడీ, స్థానిక మార్కెట్ అవకాశాలు పెంపొందించుకునేందుకు వినియోగదారులకు వస్త్ర కొనుగోలుపై ఇచ్చే 20 శాతం రిబేట్ ఊసేలేదు. అంతేకాక జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా విజయవాడలో జరిగిన సభలో చంద్రబాబు పాల్గొని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేనేత వర్గాల సంక్షేమాన్ని విస్మరించాడని, చేనేతలకు చెందిన సంక్షేమ పథకాలు అన్నింటినీ తమ ప్రభుత్వంలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అంతేగాక వారి కష్టాలు తనకు బాగా తెలుసని చెబుతూ చేనేతల ఆరోగ్య భద్రతను తన బాధ్యతగా స్వీకరిస్తున్నానని చెప్పి.. హెల్త్ ఇన్సూరెన్స్ పథకం అమలుకు రూ. 10 కోట్లు ప్రకటించారు. కానీ సోమవారం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎక్కడా ఆ పథకం అమలుకు సంబంధించి నిధుల కేటాయింపులు జరగలేదు. చేనేతలకు పెను భారంగా ఉన్న జీఎస్టీ రద్దు చేయించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని, అందుకు అవసరమయిన చర్యలలో భాగంగా కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తామని తెలుపుతూ.. కేంద్ర ప్రభుత్వం అంగీకరించకపోతే రాష్ట్రంలోని చేనేతలు చెల్లిస్తున్న జీఎస్టీ మొత్తాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందని చెప్పారు. ఈ మేరకు నేతన్నలకిచ్చిన వత్తి భరోసాను నిలబెట్టుకునేందుకు ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో తీర్మానించి కూటమి ప్రభుత్వం నిజాయతీని నిరూపించుకోవాలని చేనేతలు కోరుతున్నారు. రొయ్యలు, చేపల చెరువులకు గత ప్రభుత్వం కంటే రూ.238 కోట్లు పెంపుదలతో మొత్తం రూ.738 కోట్లు బడ్జెట్ కేటాయింపులు చేసిన ప్రభుత్వం 2 లక్షలా 20 వేల మందికి పైగా ఉపాధి చూపిస్తున్న చేనేత రంగానికి తగిన బడ్జెట్ ▶ 3లో

- సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

వెలిగొండ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ.394.50 కోట్లు కేటాయించినందుకు గానూ సిఎం చంద్రబాబుకు ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు మంగళవారం కృతజ్ఞతలు తెలియజేశారు. కనిగిరి ప్రాంతంలో కంప్రెస్ట్ బయో గ్యాస్ ఇండస్ట్రీ ఏర్పాటుకు రిలయన్స్ సంస్థతో ఒప్పందం కుదిరిన సందర్భంగా కూడా సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు.



నుజ్జునుజ్జయిన ఆటో

ఆటోను ఢీకొన్న లారీ

- ఇద్దరు మృతి
- ఆరుగురికి గాయాలు

3లో

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

ప్రజాశక్తి-పిసిపల్లి

రైతులు పొగాకు పంటలకు బదులు ప్రత్యామ్నాయ పంటల సాగు చేయాలని కనిగిరి పొగాకు బోర్డు వేలం నిర్వాహణాధికారి పి. కోటేశ్వరరావు తెలిపారు. పిసిపల్లిలో పొగాకు రైతులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఏడాది సంవత్సరం పిసిపల్లిలో 600 ఎకరాల్లో రైతులు పొగాకు పంట సాగు చేసినట్లు తెలిపారు. గత సంవత్సరం పొగాకు రేట్లు అధికంగా ఉండటంతో ఈ ఏడాది ఎక్కువమంది పొగాకు పంటను సాగు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కనిగిరి వ్యవసాయ శాఖ ఏడీ రమణ, పిసిపల్లి ఎఇ కె.ప్రకాష్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కోటేశ్వరరావు

పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-సిఎస్ పురంరూరల్

పంచాయతీల అభివృద్ధికి కార్యదర్శులు కృషి చేయాలని ఎంపిడిఒ రంగ సుబ్బరాయుడు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. తాగునీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎఇ బ్రహ్మయ్య,కార్యదర్శులు పాల్గొన్నారు.

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ శ్రీయుత రెండవ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

CC No : 214/18

Between

సయ్యద్ అన్వర్ భాషా.....పిటిషనర్ /కంప్లయినెంట్

వర్సెస్

దూతలూరి వెంకట శివకుమార్ S/o శ్రీరామమూర్తి సాయిబాబా గుడి ఎదురు లాయర్ పేట,ఒంగోలు ....రెస్పాండెంట్ /ముద్దాయి

పై నెంబర్ కేసు నందు కోర్టు వారు రెస్పాండెంట్ అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక కోర్టు వారు మీ హాజరు నిమిత్తం కేసును 18-11-2024వ తేదీన వాయిదా వేసి ఉన్నారు. ఆ రోజున మీరు స్వయంగా గాని మీ లాయర్ గారి ద్వారా గాని ఉదయం 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు ఉన్నాయెడల తెలియ జేసినవలెను లేనిచో మీకు పరోక్షంగా తీర్మానించ బడునని తెలియజేయుచున్నాము

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
P.V. రాఘవరావు
B. బాలాజీ సింగ్
న్యాయవాదులు, ఒంగోలు

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ శ్రీయుత రెండవ అదనపు జూనియర్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

CC No : 485/18

Between

ములుగు బాలగంగాధర్ ..పిటిషనర్ /కంప్లయినెంట్

వర్సెస్

ఏకాంబరం నారాయణ తండ్రి సోమయ్య సుజాతనగర్, ఒంగోలు.......రెస్పాండెంట్ /ముద్దాయి

పై నెంబర్ కేసు నందు కోర్టు వారు రెస్పాండెంట్ అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక కోర్టు వారు మీ హాజరు నిమిత్తం కేసును 18-11-2024వ తేదీన వాయిదా వేసి ఉన్నారు. ఆ రోజున మీరు స్వయంగా గాని మీ లాయర్ గారి ద్వారా గాని ఉదయం 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు ఉన్నాయెడల తెలియ జేసినవలెను లేనిచో మీకు పరోక్షంగా తీర్మానించ బడునని తెలియజేయుచున్నాము

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
P.V. రాఘవరావు
B. బాలాజీ సింగ్
న్యాయవాదులు, ఒంగోలు

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం:319/2024

కలే నాసరమ్మ ..... వాది

వర్సెస్

తారిటే కాశిరావు ..... ప్రతివాది

టు,
తారిటే కాశిరావు, తండ్రి: నాసరయ్య
డ్రైవర్స్ కాలనీ, ఆంజనేయస్వామి గుడి ప్రక్కన మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఓ.ఎస్. 319/2024లో కోర్టు వారు ప్రతివాదికి నోటీసులు ఎన్ని పర్యాయములు జారీ చేసిననూ, అందని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఆర్డర్ వేసినారు. కావున మీరు తేదీ: 22-11-2024న స్వయముగా గానీ, మీ వకీలు ద్వారా గానీ ఉదయం 10:30 గంటలకు కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 22-11-2024

బి.కాశయ్య
అడ్వకేట్, మార్కాపురం

పత్రికా ప్రకటన

మహారాజశ్రీ శ్రీయుత రెండవ జూనియర్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

CC No : 457/18

Between

రాచపూడి వెంకట నాగరాఘవరావు .....పిటిషనర్ /కంప్లయినెంట్

వర్సెస్

ఏకాంబరం నారాయణ S/o సోమయ్య సుజాతనగర్ ఒంగోలు ......రెస్పాండెంట్ /ముద్దాయి

పై నెంబర్ కేసు నందు కోర్టు వారు రెస్పాండెంట్ అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక కోర్టు వారు మీ హాజరు నిమిత్తం కేసును 18-11-2024వ తేదీన వాయిదా వేసి ఉన్నారు. ఆ రోజున మీరు స్వయంగా గాని మీ లాయర్ గారి ద్వారా గాని ఉదయం 10.30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు ఉన్నాయెడల తెలియ జేసినవలెను లేనిచో మీకు పరోక్షంగా తీర్మానించ బడునని తెలియజేయుచున్నాము

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఇట్లు
P.V. రాఘవరావు
B. బాలాజీ సింగ్
న్యాయవాదులు, ఒంగోలు

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం: 236/2024

బొగ్గెం వెంకటసుబ్బయ్య. ...... వాది

వర్సెస్

కందె చిన్న మునీశ్వరయ్య ... ప్రతివాది

టు,
కందె చిన్న మునీశ్వరయ్య, తండ్రి: నాగిశెట్టి
వడ్డె బజారు, మార్కాపురం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఓ.ఎస్. 236/2024లో కోర్టు వారు ప్రతివాదికి నోటీసులు ఎన్ని పర్యాయ ములు జారీ చేసిననూ, అందని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఆర్డర్ వేసినారు. కావున మీరు తేదీ: 26-11-2024న స్వయముగా గానీ, మీ వకీలు ద్వారా గానీ ఉదయం 10:30 గంటలకు కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 26-11-2024

బి.కాశయ్య
అడ్వకేట్, మార్కాపురం

మహారాజశ్రీ మార్కాపురం జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం: 249/2024

బలిజేపల్లి పెద్దవెంకయ్య ..... వాది

వర్సెస్

కంచెర్ల సుబ్బారావు .... ప్రతివాది

టు,
కంచెర్ల సుబ్బారావు, తండ్రి: నరసింహం
సాయిబాబా నగర్, ఎర్రగొండపాలెం టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఓ.ఎస్. 249/2024లో కోర్టు వారు ప్రతివాదికి నోటీసులు ఎన్ని పర్యాయములు జారీ చేసిననూ, అందని కారణంగా కోర్టు వారు పేపరు ప్రకటన కొరకు ఆర్డర్ వేసినారు. కావున మీరు తేదీ: 25-11-2024న స్వయముగా కానీ, మీ వకీలు ద్వారా గానీ ఉదయం 10:30 గంటలకు కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు కేసు తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 25-11-2024

బి.కాశయ్య
అడ్వకేట్, మార్కాపురం.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A.No. 1697/2022
IN
O.S.No.1268/2022

Between :-

కోట వెంకటేశ్వర్లు ...వాది

మరియు

సిరికొండ బ్రహ్మయ్య ...ప్రతివాది

To :
సిరికొండ బ్రహ్మయ్య, తండ్రి రామకోటయ్య,
హిందువు, వయస్సు 45 సం॥లు, వ్యాపారం,
నివాసం - డోరు నెం.9-102/1, 2,
తూర్పు బజారు, గిన్నెలస్వామి రోడ్డు,
రెవిన్యూ వార్డు నెం.9, చీమకుర్తి గ్రామం,
చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు దావాలో మరియు పై ఐ.ఎ. నందు ప్రతివాది/ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టుద్వారా నోటీసు పంపిన తీసు కోనందున గౌరవ కోర్టువారు మీకు నోటీసులు జారీచేయు నిమిత్తము తేది 21-11-2024కు వాయిదా వేసి మీకు నోటీసును పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదీన ఉదయం 10:30 ని॥లకు పై తెలిపిన కోర్టులో స్వయముగా గానీ, లేదా ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలియపరచు కొనవలసినది, లేని యెడల మీ పరోక్షమున పైదావాను విచారించి తీర్మా నించబడును.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు,
తేది : 12-11-2024.

ఇట్లు
పి.శ్రీనివాసులు,
హైకోర్టు న్యాయవాది,
రూం నెం.11, ఎ-బ్లాక్,
అడ్వొకేట్ ఛాంబర్స్,
జిల్లా కోర్టు ప్రాంగణము,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.
సెల్ : 9440660695

మహారాజశ్రీ ఒంగోలు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

OS.No. 40/2005

Between

నాగళ్ల వెంకట క్రిష్ణ ..... వాది

And

నాగళ్ల రమణయ్య (died) వగైరా...ప్రతివాదులు

To,
D13). నాగళ్ల హరిణి, D/o నాగళ్ల సురేష్, R/o చావలివారివీధి, సంతపేట, ఒంగోలు.
D16) చావలి భావన, D/o లేట్ చావలి సురేష్ బాబు, R/o 1వ వీధి, సంతపేట, ఒంగోలు,
D18) చావలి శ్రీనివాసరావు, S/o రాములు, R/o కృష్ణ మెమోరియల్ స్కూల్ దగ్గర, 4వ లైన్, భాగ్య నగర్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
D25) చావలి రాజేష్, S/o లేట్ Ch. క్రిష్ణ R/o చావలివారి వీధి, సంతపేట, ఒంగోలు.

పై నెంబరు దావా వాది మీ మీద మరియు మరికొందరి మీద దావా భాగపంపిణీ నిమిత్తం దాఖలు చేయగా సదురు దావా మీనోటీసు నిమిత్తం తే 19-11-2024 దికి వాయిదా అయ్యిఉన్నది. సదురు విషయంపై మీకు ఎలాంటి అభ్యంతరములున్న ఎడల పై కోర్టు వారి ఎదుట సదరు తేదీ ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకునేది లేని యెడల మీపరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలుసుకునేది.

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

వాయిదా తేదీ : 19-11-2024

ఒంగోలు

ఇట్లు
ఇనకొల్లు వేంకటేశ్వర్లు,
చక్కా బాల చెన్నయ్య,
పెన్నా నాగరాజు,
వాది తరపున అడ్వకేట్స్,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.

మహారాజశ్రీ ఒంగోలు 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.1291/2022

Between :-

దోమల వెంకటేశ్వర్లు ..వాది

మరియు

సిరికొండ బ్రహ్మయ్య ...ప్రతివాది

To :
సిరికొండ బ్రహ్మయ్య, తండ్రి రామకోటయ్య,
హిందువు, వయస్సు 45 సం॥లు, వ్యాపారం,
నివాసం - డోరు నెం.9-102/1, 2,
తూర్పు బజారు, గిన్నెలస్వామి రోడ్డు,
రెవిన్యూ వార్డు నెం.9, చీమకుర్తి గ్రామం,
చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా.

పై నంబరు దావాలో ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు కోర్టుద్వారా నోటీసు పంపిన తీసుకోనందున గౌరవ కోర్టువారు మీకు నోటీసులు జారీచేయు నిమిత్తము తేది 22-11-2024కు వాయిదా వేసి మీకు నోటీసును పేపర్ ప్రకటన ద్వారా తెలియపరచవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున మీరు పై తెలిపిన వాయిదా తేదీన ఉదయం 10:30 ని॥లకు పై తెలిపిన కోర్టులో స్వయముగా గానీ, లేదా ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలను తెలియపరచు కొనవలసినది, లేని యెడల మీ పరోక్షమున పై దావాను విచారించి తీర్మానించబడును.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

ఒంగోలు,
తేది : 12-11-2024.

ఇట్లు
పి.శ్రీనివాసులు,
హైకోర్టు న్యాయవాది,
రూం నెం.11, ఎ-బ్లాక్,
అడ్వొకేట్ ఛాంబర్స్,
జిల్లా కోర్టు ప్రాంగణము,
ఒంగోలు, ప్రకాశం జిల్లా.
సెల్ : 9440660695

Dr. Samuel George Institute of Engineering & Technology

Approved By AICTE, New Delhi & Affiliated to JNTUK, KAKINADA.
An ISO 9000 : 2001 Certified Institution

SGIET MARKAPUR Since...1997

Phone : +918596-200064 (Off)
Mobile : 9618257287, 9849332122
Fax : +918596-223127
Website : www.drsgiet.ac.in
e-mail : sgit.principal@gmail.com
drsgit_35@yahoo.co.in

College Code : 35

ADMISSION NOTIFICATION 2024-25 FOR M.TECH
'B' CATEGORY AND SUPERNUMERARY Quota SEATS

Applications are invited for admission into 1st year M.Tech in the following courses from eligible Candidates 30% seats under B-category seats (15% Non-NRI quota & 15% NRI Quota) for the academic year 2024-25 admissions.

Sl No	M.Tech Course	Total Intake	30% B category
1	CSE	36	11
2	ECE (DECE)	36	11
3	EEE (Power Electronics)	24	07
4	ME (Thermal Engg)	24	07

PGECET-2024 qualified or candidate passed the relevant qualifying examination with not less then 50% aggregate marks (45% for reserved categories) in the qualifying examination or CGPA 5 on scale of 10. Application froms and other details can be obtained from the college office on all working days from 9.30 A.M. to 4.30 P.M. and Applications can be downloded from the college website www.drsgiet.ac.in . The filled in applications alondg with copies of relevant certificates must attend from 14-11-2024 to 21-11-2024.

Contact for details: 6300426683, 9440242501. **PRINCIPAL**

Dr.SAMUEL GEORGE INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY
MARKAPUR-523316, Prakasam Dist.

Dr. Samuel George Institute of Engineering & Technology

Approved By AICTE, New Delhi & Affiliated to JNTUK, KAKINADA.
An ISO 9000 : 2001 Certified Institution

SGIET MARKAPUR Since...1997

Phone : +918596-200064 (Off)
Mobile : 9618257287, 9849332122
Fax : +918596-223127
Website : www.drsgiet.ac.in
e-mail : sgit.principal@gmail.com
drsgit_35@yahoo.co.in

College Code : 35

M.TECH SPOT ADMISSION 2024-25

APPGECET-2024 Qualified or who passed the qualifying examination with 50% and above for OC 45% and above for BC/SC/ST holders who have not taken admission in any college so far may attend for spot admissions at the college from 9.30 A.M. to 4.30 P.M. druing 14-11-2024 to 21-11-2024 with all original Certificates. The vacancies into 1st M.Tech courses will be filled as per the guidelines of the Convener - APPGECET-2024. The vacancy details are as follows.

M.Tech Course	CSE	ECE (DECE)	EEE (Power Electronics)	ME (Thermal Engg)
VACANCIES	29	29	19	19

Students admitted through SPOT admission are not eligible for Tuition Fee Reimbursement.

Contact for details: 6300426683, 9440242501. **PRINCIPAL**

Dr.SAMUEL GEORGE INSTITUTE OF ENGINEERING & TECHNOLOGY
MARKAPUR-523316, Prakasam Dist.

ఆటోను ఢీకొన్న లారీ

ఇద్దరు మృతి.. ఆరుగురికి గాయాలు

మితిమీరిన వేగంతో నిండు ప్రాణాలు బలి

ప్రజాశక్తి - కర్లపాలెం

కర్లపాలెం మండలంలోని బుద్దాం గ్రామం వద్ద జాతీయ రహదారి పక్కన ఆగి ఉన్న ప్యాసింజర్ ఆటోను వేగంగా వస్తున్న లారీ ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్, మరో ప్రయాణికుడు మృతి చెందగా ఆరుగురికి గాయాలయ్యాయి. వివరాలలోకి వెళ్తే... కర్లపాలెం నుంచి యాజలి వైపు వెళ్తున్న ఆటోను రాయల్ మెరైన్‌కు సంబందించిన లారీ అధిక వేగంతో వస్తున్న క్రమంలో బుద్దాం దగ్గరకు వచ్చేసరికి బైక్ అడ్డు రావడంతో ఒక్కసారిగా లారీ అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న ఆటోను లారీ వెనుక భాగం నుండి ఒక్కసారిగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆటో నడుపుతున్న కర్లపాలెంకు చెందిన డ్రైవర్ బి.హరీష్ (29) అక్కడికక్కడే మృతి చెందగా, మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన దేవరకొండ గణేష్(28) తీవ్రగాయాలతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ప్రమాదంలో రొయ్యల ఫ్యాక్టరీలో పనికి ఆటోలో వెళుతున్న ఖాజిపాలెంకు చెందిన బెజ్జం ఇందిర, బుద్ధంకు చెందిన మద్దిబోయిన శ్రీనివాసరావు, రాయగడ్‌కు చెందిన హబ్బి ఆకాష్, పశ్చిమ బెంగాల్‌కు చెందిన నిషి కొన్నవార్, ప్రశాంత్ కొన్నవర్, మేనకలు గాయపడ్డారు. కర్లపాలెం ఎస్ఐ రవీందర్ పోలీస్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వారిని వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వైద్యశాలలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

ట్రావెల్ బస్సు ఢీకొని పాదచారి మృతి

ప్రజాశక్తి -కనిగిరి

ట్రావెల్ బస్సు ఢీకొన్న ఘటనలో ఓ పాదచారి మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని నారపరెడ్డిపల్లి సమీపంలో జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారు జామున చోటు చేసుకుంది. రాయచోటి నుంచి విజయవాడకు వెళుతున్న ట్రావెల్ బస్సు రోడ్డు దాటుతున్న గుర్తు తెలియని వ్యక్తిని ఢీకొంది. స్థానికులు స్పందించి క్షతగాత్రుడిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అప్పటికే పాదచారుడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఎస్ఐ శ్రీరామ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన కర్నూలు-గుంటూరు జాతీయ రహదారిలోని హసనాబాద్ సమీపంలో గల సర్వీసింగ్ సెంటర్ దగ్గర మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. 60 సంవత్సరాలు వయస్సు కలిగిన తెల్లచొక్క ధరించిన గుర్తు తెలియని వ్యక్తి హసనాబాద్ సమీపంలోని సర్వీసింగ్ సెంటర్ దగ్గరలో గల చెట్టు కింద విగతజీవిగా పడి ఉన్నాడు. మద్యం సేవించి గొంతెండి చనిపోయి ఉంటాడని భావిస్తున్నారు. గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అత్యాచారం కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలం కారుమంచిలో ఇటీవల చిన్నారిపై అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడు చెన్న కేశవులును మంగళవారం రాత్రి అరెస్టు చేసినట్లు ఎస్ఐ నాగమల్లీశ్వరరావు తెలిపారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడే ఈ దారుణానికి ఒడిగట్టగా సదరు ఉపాధ్యాయుడిని బాలిక గుర్తుపట్టి చెప్పడంతో నిందితుడిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-కంభం రూరల్

మండల పరిధిలోని దేవనగరం గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుపై ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కొండారెడ్డి మంగళవారం దాడులు నిర్వహించారు. జి.ప్రశాంతి అనే మహిళను అదుపులోకి తీసుకుని ఆమె వద్ద నుంచి 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు.

పిసిపల్లి : అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 18 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ జి. కోటయ్య తెలిపారు. మండల పరిధిలోని నేరేడుపల్లి గ్రామానికి చెందిన షేక్ అల్లి సాహెబ్ అక్రమంగా మద్యం తరలిస్తుండగా పిసిపల్లిలోని విద్యుత్ కార్యాలయం వద్ద స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - చీరాల: విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన చీరాల మండలం కీర్తి వారి పాలెంలో మంగళవారం రాత్రి జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మసనం గోవింద్ (40) నూతనంగా నిర్మించుకున్న ఇంటిలో ఇనుప మంచం వేసుకొని స్టాండ్ ఫ్యాన్ ఏర్పాటు చేసుకున్నాడు. ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లు ఇనుప మంచానికి తగలడంతో గోవింద్ షాక్‌కు గురయ్యారు. స్థానికులు చీరాల ఏరియా వైద్యశాలకు తరలించగా అప్పటికే గోవింద్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. అవుట్ పోస్ట్ పోలీసులు కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరిం చారు. మృతునికి భార్య రమణా, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

చెక్కు బౌన్సు కేసులో జైలుశిక్ష

ప్రజాశక్తి -కనిగిరి: విజయవాడకు చెందిన మహ్మద్ అబ్దుల్ కరీమ్ కనిగిరికి చెందిన మహ్మద్ రఫీ దగ్గర రూ.5 లక్షలు అప్పు తీసుకుని దాని తాలుకు రూ.5 లక్షలు చెక్కు ఇచ్చారు. మహ్మద్ రఫీ చెక్కును బ్యాంకులో వేయగా బౌన్స్ అయింది. ఈ కేసు 6 సంవత్సరాలు విచారణ జరిగింది. మంగళవారం కనిగిరి జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్‌క్లాస్ న్యాయమూర్తి కె.భరత్‌చంద్ర నిందితుడు మహ్మద్ అబ్దుల్ కరీమ్‌కు ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.5 లక్షలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

వ్యక్తిపై కేసు నమోదు

ప్రజాశక్తి - నగరం : సోషల్ మీడియాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ ఫొటోలు మార్ఫింగ్ చేసి వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా కామెంట్లు పెడుతున్న షేక్ మహమ్మద్ కాజా మొయిద్దీన్ అనే వ్యక్తిపై నగరం పోలీస్ స్టేషన్లో నగరం మండల ఐటీడీపీ ఇన్‌ఛార్జి జుజ్జురి బాల నరేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నగరం ఎస్ఐ భార్గవ్ మంగళవారం కేసు నమోదు చేశారు.

వైద్యురాలిపై జర్నలిస్టుల ఫిర్యాదు

ప్రజాశక్తి - చీరాల

జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైద్యురాలిపై చర్యలు తీసుకోవాలని వైద్యశాల సూపరింటెండెంట్‌కు జర్నలిస్టులు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని స్థానిక చీరాల ఏరియా వైద్యశాల వద్ద జర్నలిస్టులు మంగళవారం నిరసన తెలియజేశారు. ఓ వ్యక్తిపై దాడి జరిగిన ఘటనలో న్యూస్ కవరేజీ చేస్తున్న మీడియా ప్రతినిధులపై ఏమర్జెన్సీ విభాగంలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఉషా తేజస్విని దురుసుగా వ్యవహరించటంతో పాటు అనుచిత వ్యాఖ్యలు చేయటంపై నల్ల బ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీడియాపై డాక్టర్ తీరు తగదన్నా రు. ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుభాషిణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జరిగిన ఘటన బాధాకరమని వైద్యురాలికి మెమో ఇవ్వటంతో పాటు జిల్లా వైద్య శాఖా అధికారులు దృష్టికి తీసుకువెళ్ళి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి నిరసనను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో చేనేతలకు రిక్తహస్తం

(మొదటిపేజీ తరువాయి)

కేటాయింపులు చేయలేదు. మొత్తం పరిశ్రమలు, వాణిజ్య శాఖ బడ్జెట్ రూ.4371.42 కోట్లు కాగా అందులో చేనేతలకు కేటాయించింది 4.42 శాతం అంటే రూ.193.19 కోట్లు. రాష్ట్ర బడ్జెట్ మొత్తం రూ.2,94,427.25 కోట్లు అంచనా కాగా, చేనేతలకు కేవలం 0.066 శాతం మాత్రమే కేటాయింపులు చేయడంతో చేనేతల పట్ల ఈ కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఆప్కోను, చేనేత సహకార సంఘాలను బలోపేతం చేయాలి

ఆప్కో సంస్థను, చేనేత సహకార సంఘాలను బలోపేతం చేయడానికి అవసరమైన నిధులు రాష్ట్ర ప్రభుత్వం తన వాటాగా చెల్లించాల్సి ఉంది. జాతీయ సహకార అభివద్ధి కార్పొరేషన్ నుండి రుణం పొందేందుకు తక్షణమే రూ.100 కోట్లు బడ్జెట్ ఆమోదం సందర్భంగా సవరణలు చేసి చేనేతలను రక్షించాలి. చేనేతలు నేరుగా లబ్ధి పొందే త్రిఫ్ట్ ఫండ్ పథకం, పరికరాల కొనుగోలు, నూలు సరఫరా సబ్సిడీ, ఉత్పత్తి, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు జరగాలి. నేతన్నలకు తక్షణమే ఉపాధి కల్పించేందుకు సహకార సంఘాల బకాయిలను రద్దు చేసేందుకు, చేనేతల రుణమాఫీ, పావలా వడ్డీ చెల్లింపులకు ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో చర్చించి సవరణల ద్వారా కేటాయింపులు చేయాలని రాష్ట్ర చేనేత జన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మాచర్ల మోహన్‌రావు, దేవన వీర నాగేశ్వరరావు, గుంటూరు మల్లికార్జునరావు డిమాండ్ చేశారు.

వెలిగొండ ప్రాజెక్టు కాంట్రాక్టర్ల కోసమా.?

(మొదటిపేజీ తరువాయి)

సదస్సు మంగళవారం జరిగింది. ఈ సదస్సులో ముఖ్యఅతిథిగా బివి రాఘవులు మాట్లాడారు. 1996లో ప్రాజెక్టు శంకుస్థాపన జరిగిందన్నారు. శంకుస్థాపన చేసిన చంద్రబాబు ఈ ప్రాజెక్టును గాలికి వదిలేశారన్నారు. కీర్తిశేషులు సిఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో మాత్రమే వెలిగొండ పనుల్లో వేగం పుంజుకుందన్నారు. ఆ తరువాత అధికార పగ్గాలు చేపట్టిన ముఖ్యమంత్రులు వెలిగొండను విస్మరించారన్నారు. దేశంలో అత్యంత వెనుకబడిన ప్రాంతం ప్రకాశం జిల్లా అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు... పోలవరం కంటే ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు అని చెప్పారు. ఈ ప్రాంతంలో వర్షాధారంపై రైతులు ఆధారపడ్డారన్నారు. ప్రజలు రక్షిత తాగునీటికి దూరమయ్యారన్నారు. ప్రాజెక్టు విషయంలో పాలకులు చిత్తశుద్ధితో వ్యవహరించకపోవడంతో నిర్మాణంలో జాప్యం జరిగిందని ధ్వజమెత్తారు.

వెలిగొండ ప్రాజెక్టు తొలి నాళ్లలో ఒకే సొరంగం ద్వారా నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఒకే సొరంగంతో వరదల ద్వారా వచ్చే నీటితో వెలిగొండ జలాశయాన్ని నింపడం సాధ్యం కాదని... రెండో సొరంగం కోసం సిపిఎం పాదయాత్ర చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పటి సిఎం డాక్టర్ వైఎస్ఆర్ వెలిగొండకు రెండో సొరంగం అవసరాన్ని వివరించినట్లు చెప్పారు. ఇంజనీర్లతో డాక్టర్ వైఎస్ఆర్ చర్చించిన తరువాత రెండో సొరంగం మంజూరు కావడం జరిగిందన్నారు. ప్రస్తుత బడ్జెట్‌లో వెలిగొండకు నిధుల కేటాయింపుతో ఇప్పట్లో పూర్తి చేసేలా సిఎం చంద్రబాబు లేరన్నారు. కేవలం రూ.393 కోట్లు మాత్రమే బడ్జెట్‌లో కేటాయించడం జరిగిందన్నారు. ఆ నిధులు ప్రాజెక్టు సిబ్బందికి, మెయింటినెన్స్ ఖర్చులకు సరిపోతాయన్నారు. వెలిగొండ ప్రాజెక్టు కోసం మరో ఉద్యమం తప్పదన్నారు. విశాల ఉద్యమాన్ని నిర్మిస్తే తప్ప ఇప్పట్లో వెలిగొండ ప్రాజెక్టు పూర్తవదన్నారు. వెలిగొండ ప్రాజెక్టు రైతులు, రైతు కూలీలకే కాదు... అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. వెలిగొండ కోసం చేపట్టే విశాల ఉద్యమంలో పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలన్నారు. కలిసి వచ్చే రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలను కలుపుకొని ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాలు ముగిసే లోపు వెలిగొండకు కనీసం రూ.1500 కోట్లు తగ్గకుండా కేటాయింపులు జరపాలని రాఘవులు డిమాండ్ చేశారు. వెలిగొండ మొదటి దశ పనులు పూర్తవ్వాలంటే ఆ మేర నిధులు అవసరమన్నారు. రూ.వెయ్యి కోట్లు నిర్వాసితులకు ప్యాకేజిగా ఇవ్వాల్సి ఉందన్నారు. మిగిలిన నిధులతో ఈ పాటికే పూర్తయిన మొదటి సొరంగంలో, వెలిగొండ జలాశయంలోకి నీటిని సంఫరా చేసే కాలువలో పెండింగ్ పనులను పూర్తి చేయవచ్చన్నారు. ప్రస్తుతం కేటాయించిన రూ.393 కోట్లతో ప్రాజెక్టు పూర్తవదన్నారు. ఇదే విధంగా ప్రతి బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తే మరో పదేళ్లకు కూడా ప్రాజెక్టు పూర్తికాదని చెప్పారు. ఈ ప్రాజెక్టుపై ఇప్పటివరకు రూ.6 వేల కోట్లకు పైగా వెచ్చించారని, కనీసం పైసా కూడా ప్రతిఫలం పొందలేదన్నారు. జాప్యం జరిగే కొద్దీ అంచనాలు పెరుగున్నాయే తప్ప ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. త్వరగా ప్రాజెక్టును పూర్తి చేస్తే రైతులు, రైతు కూలీలు, వ్యాపారులు, కార్మికులు ఎందరో జీవితాల్లో వెలుగులు నింపవచ్చన్నారు. వెలిగొండ ప్రాజెక్టులో జరుగుతున్న జాప్యం కారణంగా ఈ ప్రాంత రైతన్నట్లు ఏటా నష్టాల బాటలో ఉంటున్నారన్నారు. వ్యవసాయంలో నష్టాలు తట్టుకోలేక ఎందరో రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

నిర్వాసితుల విషయంలో ప్యాకేజి ఎప్పుడిచ్చినా అదే ప్యాకేజి అని ప్రభుత్వం భావించినట్లుగా ఉందని బివి రాఘవులు ఎద్దేవా చేశారు. ప్యాకేజి నిర్ణయించిన దగ్గర నుండీ వడ్డీతో సహా చెల్లించాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముంపు గ్రామాల నుంచి ఖాళీ చేసే నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు ప్యాకేజీ ఇవ్వకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రాజెక్టు కోసం త్యాగం చేసిన నిర్వాసితులు కడు పేదరికంలోకి నెట్టబడ్డారన్నారు. ఈ పాపం పాలకులదేనని హితవు పలికారు. వెలిగొండ ప్రాజెక్టులో జరుగుతున్న లోపాలను గుర్తించేందుకు ప్రభుత్వం కమిటీ వేయాలని కోరారు. లోపం ఎక్కడ జరుగుతోందో తెలుసుకోవాలన్నారు. స్వయంగా సిఎం చంద్రబాబు వెలిగొండపై దృష్టి సారించాలన్నారు. తాము కూడా వెలిగొండ ఆవశ్యకతను వివరిస్తూ లేఖను ప్రభుత్వానికి పంపుతామని చె ప్పారు. వెలిగొండ ప్రాజెక్టు పనుల్లో ఇక జాప్యం జరగడానికి వీల్లేదని, నిర్వాసితులకు అన్యాయం జరగకుండా మెరుగైన ప్యాకేజీతో సాగనంపేందుకు బలమైన ఉద్యమం కోసం ఈ ప్రాంత ప్రజలు ఐక్యంగా కలిసి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వెలిగొండ విషయంలో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిందేనన్నారు. అందుకోసం బలమైన ఉద్యమం అవసరమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మార్కాపురంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణం నిలిచిపోవడం దారుణమన్నారు. జగన్ మీద నెట్టడం... చంద్రబాబు తప్పిదాలను కప్పి పుచ్చుకోవడం సరికాదన్నారు. ఈ ప్రాంతంలో మెడికల్ కళాశాల ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో చంద్రబాబు భారాలు మోపమని చెప్పడం జరిగిందన్నారు. వైసిపి బాటలోనే టిడిపి కూటమి నడుస్తోందన్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచనని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత రూ.17 వేల కోట్లమేర భారాలు వేస్తున్నారన్నారు. అదానీకి ఆదాయం పెంచేందుకు స్మార్ట్ మీటర్లు తీసుకువస్తున్నారని విమర్శించారు. స్మార్ట్ మీటర్లతోనూ వినియోగదారులకు నష్టాలు అధికంగా ఉంటాయన్నారు. కేంద్రంలోని బిజెపి మతోన్మాదం రెచ్చగొడుతోందన్నారు. వక్ఫ్ ఆస్తులను కాజేసేందుకు కొత్త చట్టం తీసుకురావడం సరికాదన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను, భారాలను ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. సదస్సులో సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి డి సోమయ్య, మండల కార్యదర్శి గుమ్మా బాలనాగయ్య, నాయకులు డికెఎం రఫీ, వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితుల పోరాట కమిటీ నాయకులు ఒంటెద్దు పిచ్చి రంగారెడ్డి, బుర్రి వెంకటేశ్వర్లు, నల్లబోతుల కొండయ్య, కటికల బాలపిచ్చయ్య, చింతగుంట్ల సుబ్బరామిరెడ్డి తదితరులు మాట్లాడారు.

సమస్య పరిష్కరిస్తానని ఎపిఎం హామీ

తాత్కాలికంగా ఆందోళన విరమించిన విఒఎలు

ప్రజాశక్తి - పంగులూరు

అక్రమంగా తొలగించిన విఒఎలను, మండల సమైక్య అధ్యక్షురాలిని విధుల్లోకి తీసుకోవాలని గత రెండు రోజులుగా స్థానిక స్త్రీ శక్తి కార్యాలయం ముందు విఒఎలు చేపట్టిన ఆందోళన తాత్కాలికంగా విరమించారు. అక్రమంగా తొలగించబడిన విఒఎలను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సోమ, మంగళవారాల్లో ధర్నా చేశారు. సోమవారం రాత్రి మహిళలు కార్యాలయం ముందు నిద్రించారు. మంగళవారం కార్యాలయం ముందు ధర్నా చేయడంతో ఎపిఎం జ్యోతి ప్రసాదు కార్యాలయానికి వచ్చారు. దీంతో సిపిఎం నాయకులు రాయిని వినోద్ బాబు, తలపనేని రామారావు, గుడిపాటి మల్లారెడ్డి, ప్రజా కళాకారుడు నందవరపు జాన్ సాహెబ్ తొలగించబడిన విఒఎలు బండి సావిత్రి దేవి, హేమలత, మీరాభి, మండల సమైక్య అధ్యక్షు

ఎపిఎంతో మాట్లాడుతున్న విఒఎలు, సిపిఎం నాయకులు

రాలు నాగలక్ష్మి తదితరులు చర్చలు జరిపారు. చర్చలో మండల సమైక్య అధ్యక్షురాలు నాగలక్ష్మి సమస్య వెంటనే పరిష్కరిస్తానని, తీర్మానం రాసి సంతకం చేసి బ్యాంకుకు పంపారు. విఒఎల సమస్యను సోమవారంలోపు జిల్లా స్థాయి అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని, వారిని విధుల్లోకి తీసుకోకపోతే కంటెంట్ కోర్టుకు వెళ్ళమని ఎపిఎం చెప్పారు. ఈ సందర్భంగా విఒఎలు మాట్లాడుతూ సోమవారంలోపు సమస్య పరిష్కారమై తమను విధుల్లోకి తీసుకుపోతే సోమవారం నుండి ఆందోళన ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు రాయిని వినోద్ బాబు, తలపనేని రామారావు, గుడిపాటి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినప్పుడల్లా చిన్న ఉద్యోగులను మార్చుతూ వారిపై ప్రతాపం చూపించడం సరైనది కాదని అన్నారు. కోర్టు విఒఎలకు అను కూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ దాన్ని అమలు చేయకుండా తాత్సారం చేయడం సరైనది కాదని అన్నారు. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, డ్వాక్రా సంఘాల మహిళలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని కోరారు.

మంత్రి నిమ్మలతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కొండయ్య

మంత్రి దృష్టికి సాగునీటి సమస్య

ప్రజాశక్తి - చీరాల

నియోజకవర్గంలో సాగునీటి కోసం రైతులు ఎదుర్కొంటున్న సమస్యను ఎంఎల్ఎ కొండయ్య నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు దృష్టికి తీసుకువెళ్ళారు. అమరావతిలో మంగళవారం జరిగిన వర్క్ షాప్ అనంతరం ఆయన ఇరిగేషన్ స్కీం, ఇతర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. రైతుల సమస్యల పరిష్కారంపై మంత్రి నుండి హామీలు తీసుకున్నారు.

అంతర్జాతీయ పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - చీరాల

మెడల్స్‌తో ఎస్బి హెడ్ కానిస్టేబుల్ నాగరాజు

రెండో పట్టణ పోలీసు స్టేషన్ పరిధి లోని ఎస్‌బి హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ నాగరాజు అంతర్జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ ఏడాది జులైలో హైదరాబాద్‌లో జరిగిన జాతీయ స్థాయి క్రీడల్లో గోల్డ్, సిల్వర్ మెడల్స్ సాధించటంతో పాటు అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారు. వెస్ట్ బెంగాల్‌లో న్యూ కూచ్ బీహార్ స్టేడియంలో ఈ నెల 15నుండి 17 వరకు జరిగే పోటీల్లో ఎంపికైయ్యారు. 40 ప్లస్ విభాగంలో షాట్ పుట్, జావెలిన్ త్రో పోటీల్లో పాల్గొన నున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న బిసి నాయకులు కేశన శంకరరావు

ప్రజారంజకంగా బడ్జెట్

ప్రజాశక్తి - నిజాంపట్నం

కూటమి ప్రభుత్వం బడ్జెట్ ప్రజారంజకంగా ఉందని ఎపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. గత వైసీపీ ప్రభుత్వ అరాచకత్వంతో ఆగాధంలో కూరుకుపోయిన రాష్ట్ర ఆర్థిక రథాన్ని మళ్లీ గాడిన పెట్టి ముందుకు నడిపించేందుకు చంద్రబాబు నేతృత్వంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ ప్రవేశపెట్టారని అన్నారు. కష్టకాలంలో కూడా అందరూ మెచ్చేదిగా ఉందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు విద్య, వైద్యం, ఉద్యోగ, ఉపాధి, నీటిపారుదల, వర్తక, వాణిజ్య, పారిశ్రామిక రంగాలకు, సంక్షేమం, అభివృద్ధిని సమతుల్యం చేస్తూ బడ్జెట్ కేటాయింపులు జరిగాయన్నారు.

భూముల రికార్డులు పరిశీలిస్తున్న ఆర్‌డిఒ గ్లోరియ

ప్రభుత్వ భూముల పరిశీలన

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను బాపట్ల ఆర్‌డిఒ పి గ్లోరియ మంగళవారం తనిఖీ చేశారు. తహశీల్దారు పి బ్రహ్మయ్య, ఎంఆర్ఐ ప్రేమ్ కుమార్, విఆర్ఒ శిరీష్, సర్వేయర్ బలాంజనేయులు పాల్గొన్నారు.

భవనాసి, పోలిరెడ్డి ప్రాజెక్టుల ఊసే లేని బడ్జెట్

రైతు సంఘం జిల్లా నాయకులు కందిమల్ల రామ కోటేశ్వరరావు

ప్రజాశక్తి - పంగులూరు

అసెంబ్లీ ప్రవేశపెట్టిన బడ్జెట్లో జిల్లాలోని జల వనరులకు ప్రాధా న్యత ఇవ్వలేదని, భవనాసి రిజర్వా యర్, పోలిరెడ్డి ఎత్తిపోతల పథకంల ఊసే లేదని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కండిమల్ల రామకోటేశ్వ రరావు అన్నారు. పోలవరం ప్రాజెక్టు మాత్రమే ప్రాధాన్యత నిచ్చి మిగతా ప్రాజెక్టులను విస్మరించారని విమ ర్శించారు. వెలుగొండ ప్రాజెక్టుకు రూ.2వేల కోట్లు అవసరం కాగా

రైతు సంఘం జిల్లా నాయకుడు కందిమల్ల రామ కోటేశ్వరరావు

రూ.340కోట్లు మాత్రమే కేటాయించి చేతులు దులుపుకుందని అన్నారు. అద్దంకి నియోజకవర్గంలో పోలిరెడ్డి ఎత్తిపోతల పథకం, భవనాసి రిజర్వాయర్లను విస్మరించారని అన్నారు. ఎత్తిపోతల పథకం పూర్తయితే 20వేల ఎకరాలకు సాగునీటితో పాటు, 14 గ్రామాలకు తాగునీటి సౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. భవనాసి రిజర్వాయర్‌కు కొద్దిపాటి పనులు చేస్తే నిర్మాణం పూర్తవుతుందని అన్నారు.

సిపిఎం ప్రజాపోరును జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ముండ్లమూరు

నవంబర్ 8 నుండి 15 వరకు తహశీల్దారు కార్యాలయాల వద్ద ధర్నాలు జయప్రదం చేయాలని మంగళవారం కరపత్ర ప్రచారం చేశారు. గత నెల రోజులుగా వంట నూనెలు, కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయని, పండుగల సందర్భంగా ధరల ప్రభావం కనిపిస్తోందని, రేషన్ షాపుల ద్వారా నిత్యవసర సరుకులు అందించాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలొస్తాయని ఎదురుచూస్తున్న యువత నిరాశకు గురవుతుందని, డీఎస్సీ వాయిదా పడిందని, ప్రత్యేక డీఎస్సీ ప్రకటించలేదని, కోచింగ్ తీసుకున్న యువత అయోమయంలో ఉన్నారని సిపిఎం నాయకులు

కరపత్రాలు పంపిణీ చేస్తున్న సిపిఎం నాయకులు

పేర్కొన్నారు. ఇసుక, మద్యం, కరెంటు చార్జీలు, మహిళలు, దళితులపై అత్యాచారాలు పెరుగుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెల్లంపల్లి ఆంజనేయులు, బోడపాటి హనుమంతరావు, గంగినేని సత్యనారాయణ పాల్గొన్నారు.

ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో ఆకస్మిక తనిఖీ

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని వివిధ హోటల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లపై ఫుడ్ సేఫ్టీ ఇన్స్‌పెక్టర్ కె దేవరాజు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. పట్టణంలోని రింగ్ రోడ్ సెంటర్లోని సూపర్ మార్కెట్లో సరుకులు పరిశీలించారు. నెహ్రూ బొమ్మ వద్ద ఉన్న ఫాస్ట్ సెంటర్లను, బిర్యాని హోటల్స్‌లో ఆహారాన్ని పరిశీలించారు. బిర్యానీ పాయింట్ సెంటర్లలో బిర్యానీలో రకరకాల రంగులు కలుపుతున్నారని అన్నారు. రుచి కోసం అత్యంత ప్రమాదకరమైందని అన్నారు. మరిగిన నూనె నల్లబడిపోయి అందులో మరలా మరలా ఆహార పదార్థాలు తయారు చేస్తే అవి తిన్న వారికి క్యాన్సర్ సోకే ప్రమాదం పొంచి ఉంటుందని అన్నారు. ఈ టెస్టింగ్ సాల్ట్ వల్ల నాలుక రుచి కోల్పోయి టంగ్ క్యాన్సర్ వస్తుందని అన్నారు. హోటల్లో నిప్పులు, మంటలపై చికెన్, మటన్లకు రంగులు పూసి విక్రయిస్తున్నారని, ఆరోగ్య ప్రమాణాలకు ఎంతో హానికరమని అన్నారు. లైసెన్సు లేకుండా హోటల్స్ నడిపితే రూ.5లక్షల జరిమానాతో


తనిఖీ చేస్తున్న ఫుడ్‌సేఫ్టీ అధికారి కె దేవరాజు

పాటు ఆరు నెలల జైలు శిక్ష ఉంటుందని తెలిపారు. ఇది గమనించి వ్యాపారాలు ప్రారంభించే ముందు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోవాలని హెచ్చరించారు. కాలం తీరిన పదార్థాలు విక్రయిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. పరిశుభ్రత, కిరాణా షాపుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి నాణ్యమైన ఆహార పదార్థాలు, సరుకులు అందజేయాలని కోరారు.

దాత కృష్ణారెడ్డిని సత్కరిస్తున్న రోటరీ ప్రతినిధులు

బధిరుల పాఠశాలలో అన్నదానం

ప్రజాశక్తి - అద్దంకి

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సీనియర్ రోటేరియన్ బిజ్జం వెంకట కృష్ణారెడ్డి 55వ పుట్టినరోజు సందర్భంగా చైతన్య బధిరుల పాఠశాల్లోని విద్యార్థులకు మంగళవారం అన్నదానం చేశారు. విభిన్న ప్రతిభావంతులు దైవ స్వరూపులని అన్నారు. అలాంటి విద్యార్థుల మధ్య పుట్టినరోజు జరుపుకోవటం ఎంతో ప్రశాంసనీయమని అన్నారు. కృష్ణారెడ్డి వ్యాపార రంగంతో పాటు సేవా రంగంలో ముందుంటారని పేర్కొన్నారు. కృష్ణారెడ్డి చేత బర్త్ డే కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, బివి కృష్ణారెడ్డి, డాక్టర్ ఉబ్బా దేవపాలన, సందిరెడ్డి శ్రీనివాసరావు, ఊటుకూరు రామకోటేశ్వరావు, ఎజిపి యరమోతు రమేష్ బాబు, కొల్లి సురేంద్రబాబు, కూకట్ల సుబ్బారావు, లేవీ ప్రసాద్, సురేంద్ర, ప్రిన్సిపాల్ ఆరోగ్యం, కొల్లా భువనేశ్వరి, అంజాద్ భాషా పాల్గొన్నారు.

సహాయం అందజేస్తున్న సర్పంచి టి కృష్ణమోహన్

షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి - కొల్లూరు

మండలంలోని తోకలవారిపాలెంలో కరెంట్ షార్ట్ సర్క్యూట్‌తో పులపాటి నాగరాజుకు చెందిన పూరిల్లు మంగళవారం దగ్ధమైనది. షార్ట్ సర్క్యూట్ జరిగిన వెంటనే ఇల్లు మొత్తం మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైందని ఇంటి యజమాని నాగరాజు తెలిపారు. ఇంట్లోని బట్టలు, పిల్లలు చదువుకునే పుస్తకాలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, బ్యాంకు ఎకౌంటు పుస్తకం, ఫ్రిడ్జ కాలి బూడిదైందని తెలిపారు. ఒక్క వస్తువు తీసుకోలేక పోయినట్లు తెలిపారు. కట్టుబట్టలతో మిగిలిగినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

సర్పంచి ఆర్థిక సహాయం

షార్ట్ సర్క్యూట్‌తో ఇళ్లు కోల్పోయిన పులపాటి నాగరాజుకు తోకలవానిపాలెం సర్పంచ్ టి కృష్ణమోహన్ 25కేజీల బియ్యం, కరెంటు సర్వీస్ వైరు, ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం నుండి సహాయం అందేవిధంగా చూస్తామని బరోసా ఇచ్చారు. కార్యక్రమంలో విఆర్ఒ వెంకటరత్నం, టిడిపి నాయకులు కె శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

బుధవారం 13 నవంబర్ 2024

బ్లాక్‌మార్కెట్‌లో ఇసుక అమ్మకాలు వాస్తవమే..

గనులు, భూగర్భ శాఖ అధికారి విష్ణువర్ధన్‌రావు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

జిల్లాలో ఇసుక రీచ్‌లు లేనందున ఇసుకకు ఇబ్బందులు తప్పడం లేదని మార్కాపురం డివిజనల్ గనులు, భూగర్భ శాఖ అధికారి ఎం విష్ణువర్ధన్‌రావు తెలిపారు. ఈ నెల 11న ప్రజాశక్తి దినపత్రికలో 'పనులు సాగక..పూట గడవక' అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. బ్లాక్‌మార్కెట్‌లో ఇసుక అధిక ధరలకు విక్రయిస్తున్న మాట నిజమేనన్నారు. జిల్లాలో మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం, కనిగిరి, దర్శి ప్రాంతాలలో ఇసుక డిపోలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రభుత్వం నిర్ణయించిన అమ్మకపు ధర ప్రకారం టన్ను రూ.1500కు విక్రయించాల్సి ఉందన్నారు. ఇసుక డిపో ఏర్పాటుకు ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అయితే డిపో ఏర్పాటు చేసిన వ్యక్తి ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇసుక విక్రయించాలని చెప్పారు. యర్రగొండపాలెంలో స్టాక్ యార్డు లేని కారణంగా ఇసుక ఇబ్బందులు ఉన్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న నిర్మలాదేవి

'ఉపాధి' పనులపై ఫీల్డ్‌అసిస్టెంట్లకు శిక్షణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మార్కాపురం క్లస్టర్ పరిధిలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల్లోని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు మంగళవారం యర్రగొండపాలెం పట్టణంలోని మండల పరిషత్ సమావేశపు భవనంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కాపురం క్లస్టర్ ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ నిర్మలాదేవి మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పనుల గురించి దిశానిర్దేశం చేశారు. హౌసింగ్ మంజూరైన లబ్ధిదారులకు గృహ నిర్మాణాన్ని బట్టి పనులు కల్పించాలన్నారు. పనులు కోరిన ప్రతి కుటుంబానికీ వంద రోజుల పనిని కల్పించాలని ఆదేశించారు. పని దినాలను పంచాయితీల వారీగా విభజించి ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్‌కు టార్గెట్‌లను నిర్దేశించారు. టార్గెట్ ప్రకారం పనుల డిమాండ్‌లు పెట్టి ప్రతి గ్రామంలో వేతనదారులకు విధిగా ఉపాధి పనులు కల్పించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనుల్లో క్వాలిటీ, క్వాంటిటీ ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఎక్కడైనా ఫీల్డ్‌అసిస్టెంట్లు లేని పక్షంలో సీనియర్ మేట్ల ద్వారా పనులు చేయించాలన్నారు. ప్రతి పనికీ విధిగా ఫోన్‌లో ఫొటోలు, వీడియోలు తీసి వాటిని భద్రపరుచుకోవాలన్నారు. అధికారులు అడిగినప్పుడు వాటిని వర్క్స్ ఫైల్స్ ఆధారంగా చూపించాలని తెలిపారు. కార్యక్రమంలో సీడీసీఎల్‌ఆర్‌సి కోర్సు డైరెక్టర్ శ్యాంసన్, యర్రగొండపాలెం ఏపీవో ఎం శైలజ, ఈసీ లక్ష్మా నాయక్‌తో పాటు యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్ట్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

విధుల్లోకి తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

స్థానిక ఒంగోలు నగరపాలక సంస్థలో గత 15 సంవత్సరాల నుంచి పారిశుధ్య విభాగంలో పనిచేస్తున్న మేస్త్రీలను విధుల్లో కొనసాగించాలని, వేతనాలతో కూడిన మస్టర్ ఇవ్వాలని మంగళవారం స్థానిక ఐదో పారిశుధ్య డివిజన్లో ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఒంగోలు నగర పాలక సంస్థ మేయర్ గంగాడ సుజాతకి యూనియన్ తరపున వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పారిశుధ్య విభాగంలో విధులు నిర్వహిస్తూ ప్రజాప్రతినిధులకు, ప్రజలకు మరియు కార్మికులకు సమన్వయకర్తలుగా ఉంటూ మేస్త్రీలుగా కొంతమంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక రాజకీయ నాయకులు, మున్సిపల్ అధికారులు కార్మికులపై రాజకీయ కక్ష వేధింపులకు పాల్పడుతూ.. కార్మికుల్ని నోటి మాట ద్వారా సెప్టెంబర్ 22వ తేదీ నుండి నేటి వరకు మస్టర్ వేయకుండా, వేతనాలతో బిల్లులు ఇవ్వకుండా మేస్త్రీలుగా ఉన్న కార్మికులపై రాజకీయ కక్ష వేధింపులు చేస్తున్నారని విమర్శించారు. ఇలాంటి చర్య దుర్మార్గమని తెలియజేశారు. కార్పొరేషన్‌లో కార్మికులు సమస్యలు పరిష్కరించకుండా, కార్మికులపై రాజకీయ కక్ష వేధింపులు సరైనవి కాదన్నారు. నేటికీ పారిశుధ్య పనిచేస్తున్న కోవిడ్ కార్మికులకి ఐదు నెలలు పూర్తి కావస్తున్నా, వేతనాలు బకాయిలు ఉన్నాయా.? అని తెలిపారు. అలాగే ఆప్కాస్‌లో పనిచేస్తున్న కార్మికులకి గత ఫిబ్రవరి నెల మెడికల్ అలవెన్స్ మరియు 12వ తేదీ ముగిసినా అక్టోబర్ నెల వేతనం కార్మికులకి అకౌంట్లో పడలేదని వివరించారు. ఈఎస్ఐ కార్డులు అప్లికేషన్ తీసుకొని రెండు మాసాలు పూర్తి అవుతున్నా ఒక్క కార్మికుడికి కూడా ఈఎస్ఐ కార్డు ఇవ్వలేదని తెలిపారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర నాయకులు కె.సామ్రాజ్యం, యు.రత్నకుమారి, నగర అధ్యక్ష, కార్యదర్శులు జి.నరసింహ, టి.విజయమ్మ, యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, యూనియన్ నాయకులు ఆర్ శ్రీనివాసరావు, కే.వెంకటేశ్వర్లు, ఎం.బాబు, కే ఆదినారాయణ, సిహెచ్ వెంకటేశ్వర్లు, గోపి పాల్గొన్నారు.

మేయర్‌కు అర్జీ ఇస్తున్న ఫెడరేషన్ నాయకులు

మూడు బాటిళ్లు మాత్రమే విక్రయించాలి

ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మద్యం దుకాణాలలో ఒక వ్యక్తికి మూడు బాటిల్స్ మాత్రమే విక్రయించాలని, లేకుంటే చట్టపరంగా సంబంధిత లైసెన్స్‌దారునికి చర్యలు తప్పవని యర్రగొండపాలెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ సిహెచ్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. యర్రగొండపాలెం ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో యర్రగొండపాలెం మండలంలో 5, పుల్లలచెరువు మండలంలో 3, త్రిపురాంతకం మండలంలో 5 చొప్పున మొత్తం 13 మద్యం దుకాణాలకు రాష్ట్ర ప్రభుత్వం లైసెన్స్ మంజూరు చేసిందని తెలిపారు. మద్యం షాపుల వద్ద, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించకూడదని హెచ్చరించారు. బెల్ట్ షాప్‌లు నిర్వహిస్తే మద్యం విక్రయించిన సంబంధిత లైసెన్స్‌దారులకు మొదటి విడతగా రూ.ఐదు లక్షలు జరిమానా ఉంటుందని, రెండవసారి పునరావత్తమైతే ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. నాటు సారా తయారు చేసినా, విక్రయాలు జరిపినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతానికి మద్యం దుకాణాల వద్ద మద్యం సేవించేందుకు పర్మిట్ రూములకు అనుమతులు లేవని చెప్పారు. మద్యం దుకాణాలు వద్ద ఎక్సైజ్ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన మద్యం బాటిల్ ధరల పట్టికను పరిశీలించి సంబంధించిన ధరలకే మద్యం బాటిళ్లు వినియోగదారుడు కొనుగోలు చేసుకోవాలని సూచించారు. సారా రహిత సమాజమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. 21 ఏళ్ల లోపు వారికి మద్యం విక్రయించకూడదని హెచ్చరించారు.

ఎక్సైజ్ సిఐ శ్రీనివాసులు

ఎల్ఐసి పరిరక్షణకు

ఫిబ్రవరి 11న చలో పార్లమెంట్

ఆలిండియా వర్కింగ్ ప్రెసిడెంట్ యల్.మంజునాథ్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజల సంస్థ ఎల్ఐసిని రక్షించుకునేందుకు 2025 ఫిబ్రవరి 11న చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి ఏఒఐ) ఆలిండియా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ మంజునాథ్ తెలిపారు. ఎల్ఐసిఎఒఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు ఒంగోలు రెడ్ క్రాస్ భవనంలో మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా ఎల్.మంజునాథ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, ఐఆర్‌డిఏ ప్రతిపాదించిన కొత్త విధానాల వల్ల ఏజెంట్ల కమిషన్ పెంచకపోగా తగ్గించారన్నారు. పాలసీలపై ప్రీమియంను పెంచడం, కనీస బీమాను పెంచడం, వయోపరిమితిని కుదించడంతో ఇన్సూరెన్స్ తీసుకునే వారి సంఖ్య తగ్గిపోయే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం చర్యలు చూస్తుంటే ఎల్ఐసిని ఉద్దేశపూర్వకంగా దెబ్బతీసి కార్పొరేట్లకు కట్టబెట్టే ప్రయత్నాలుగా కనబడుతున్నాయన్నారు. ఈ చర్యలను యూనియన్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. యూనియన్ జోనల్ ప్రధాన కార్యదర్శి పిఎల్ నరసింహారావు మాట్లాడుతూ ఐఆర్‌డిఏ, కేంద్ర ప్రభుత్వ చర్యలకు నిరసనగా దేశవ్యాప్తంగా దశలవారీగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అందులో భాగంగా అన్ని బ్రాంచీల వద్ద గేట్ మీటింగ్‌లు, ఈనెల 10 నుండి డిసెంబర్ 10 వరకు డివిజనల్ ఆఫీసు వద్ద ధర్నాలు చేపడుతున్నామన్నారు. డిసెంబర్ 20 నుండి ఏజెంట్లు, ఖాతాదారులు, ప్రజల దగ్గర నుండి కోటి సంతకాల సేకరణ, దేశం లోని అన్ని నియోజకవర్గాల పార్లమెంటు సభ్యులకు వినతిపత్రాలు సమర్పిస్తున్నామన్నారు. అంతిమంగా ఫిబ్రవరి 11న చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.రవి కిషోర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కె రాజశేఖర్, రాష్ట్ర కోశాధికారి పి.శ్రీనివాసరావు, నెల్లూరు డివిజన్ అధ్యక్షులు బెజవాడ శివయ్య, ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. వెంకట్రావు, కోశాధికారి జి ధనుంజయ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంజునాథ్

భద్రతపై చిన్నారులకు అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

చిన్నపిల్లల భద్రతపై మండలంలోని రామచంద్రకోట మొయిన్ ప్రాథమిక పాఠశాల నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మహేష్ మాట్లాడుతూ పిల్లలకు గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ మరియు అపరిచిత వ్యక్తులు అందించే తినుబండరాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ సాయి ప్రశాంతి

కేన్సర్‌పై అవగాహన

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని చింతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ ఆర్ సాయి ప్రశాంతి ఆధ్వర్యంలో మంగళవారం వైద్య సిబ్బందికి కేన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో జరిగే కేన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని స్క్రీనింగ్ చేపట్టాలన్నారు. ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. అనుమానిత కేసులు ఉంటే తన దష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ యమ్ యాగ్నిక్, సి హేవో పి మంత్రునాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'పొలం పిలుస్తోంది' కార్యక్రమంలో అధికారులు

కొలుకులలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని కొలుకుల, గోళ్లవిడిపి గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది.. కార్యక్రమాలు నిర్వహించారు. సాగులో ఉన్న కంది, పత్తి, మిరప పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కెవి.శేషారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు మాల్యాద్రిరెడ్డి, డి ధనేశ్వర నాయక్, విఏఏలు షేక్ మస్తాన్ వలి, పార్వతి బాయ్ పాల్గొన్నారు.

పుల్లలచెరువు: మండలంలోని ముటుకుల బీర్నెనిపల్లి గ్రామాలలో మంగళవారం వ్యవసాయాధికారి నిర్మలాదేవి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఐఏవో రామయ్య, వ్యవసాయ సిబ్బంది కొండా నాయక్, వెంకటేశ్వర్లు నాయక్, రైతులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: మండలంలోని యడవల్లి, గంటావానిపల్లి గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యదసాయాధికారి జవహర్‌లాల్ నాయక్ మిరప, బత్తాయి పంటలను పరిశీలించి రైతులకు సస్యరక్షణ చర్యలు గురించి తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఏరువ మల్లికార్జునరెడ్డి పాల్గొన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో ఈనెల 14వ తేది నుంచి 20వ తేది వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రంథపాలకురాలు కటికల ఝూన్సీ తెలిపారు. 14వ తేదిన బాలల దినోత్సవం, 15వ తేదిన పుస్తక ప్రదర్శన, 16 వ తేదిన గ్రంథాలయ ఉద్యమకారుల జీవిత చరిత్రలు వివరించటం, 17 వ తేదిన కవి సమ్మేళనం, 18 వ తేదిన ముగ్గుల పోటీలు, 19వ తేదిన క్విజ్ పోటీలు, 20వ తేదిన ముగింపు సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మందులు అందజేస్తున్న డాక్టర్ నిర్మల్‌కుమార్

గురిజేపల్లిలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - సంతమాగులూరు

గ్రానైట్ క్వారీలలో పనిచేసే కార్మికులు సీజనల్ వ్యాధులు పట్ల జాగ్రత్తలు పాటించడం వల్ల వ్యాధులకు దూరంగా ఉండవచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిర్మల్ కుమార్ సూచించారు. మండలంలోని గురిజేపల్లి గ్రామంలోని సచివాలయం ఆవరణలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఈపీరియల్ విష్ణు హర్ష గ్రానైట్ సహకారంతో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్రానైట్ పరిశ్రమలు, క్వారీల్లో పనిచేసే కార్మికులకు ఇటీవల జ్వరాలు, కీళ్ల నొప్పులు, దగ్గు సోకడంతో వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. క్వారీలలో పనిచేసే కార్మికులు మాస్కు, చేతులకు గ్లౌజులను పెట్టుకొని పనులు చేయాలని అన్నారు. లేకుంటే శ్వాసకోశ వ్యాధులు సోకే ప్రమాదం ఉందన్నారు. శిబిరంలో 200 మందికి కంటి పరీక్షలు, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులతో పాటు కళ్లజోళ్లు అందజేశారు. వైద్య పరీక్షలకు హాజరైన వారికి దాతలు త్రాగునీరు, అల్పాహారం అందజేశారు. సర్పంచి గుంటి పెద్దబ్బాయి, డాక్టర్లు సాహిత్య, కంటి వైద్య నిపుణులు ఎల్లారెడ్డి, వేముల లక్ష్మయ్య పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేస్తున్న ఎంఇఒ కోటేశ్వరరావు

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - సంతమాగులూరు

భవిత కేంద్రంలోని విద్యార్థులకు దాతలు అందజేసిన బోధన అభ్యసన సామాగ్రి, ఆట వస్తువులను ఉపయోగించి విద్యాపరంగా అభివృద్ధి చేయాలని ఎంఇఒ వేమవరపు కోటేశ్వరరావు తెలిపారు. స్థానిక ఎంపిపిఎస్ కాలనీ పాఠశాల నందు ఉన్న ప్రత్యేక అవసరాల విద్యార్థులకు నిర్వహిస్తున్న భవిత సెంటర్లో ఫిజియోథెరపీ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరపల్లి శ్రీధర్ బాబు, ఆయన స్నేహితుల సహకారంతో రూ.12వేల విలువైన బోధన, అభ్యసన సామాగ్రి, ఆట వస్తువులు అందజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులకు నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు డాక్టర్ ఇందిరా ప్రియదర్శిని, పాఠశాల హెచ్ఎం కె అనురాధ, ఎంఈఓ దినేష్ కుమార్, ఐఆర్టిలు ఫిలిప్ రెడ్డి, చంద్రశేఖర్, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

14న శిక్షణ

ప్రజాశక్తి అద్దంకి

పంచాయతీ, మండల పరిషత్ అభివృద్ధి ప్రణాళిక తయారు చేసేందుకు ఈనెల 14న ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపిపి, జడ్పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, తహశీల్దారు, వ్యవసాయాధికారులు, గ్రామ సంఘ అధ్యక్షులు, డిజిటల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు మండల స్థాయిలో ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసినట్లు ఎంపిడిఒ సింగయ్య తెలిపారు. శిక్షణా తరగతులకు అధికారులు, ప్రజా ప్రతినిధులు అభివృద్ధి ప్రణాళిక తయారీకి సూచనలు అందించాలని కోరారు.

17న మండల సమావేశం

ప్రజాశక్తి అద్దంకి

మండల ప్రజా పరిషత్తు సాధారణ సర్వసభ్య సమావేశం ఈనెల 17న మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన సమావేశం జరుగుతుందని ఎంపిడిఒ సింగయ్య తెలిపారు. సమావేశానికి ఎంపిటిసిలు, సర్పంచులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

పొగాకుకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

మాట్లాడుతున్న అద్దంకి ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ

మాట్లాడుతున్న పర్చూరు ఎఒ రామమోహనరెడ్డి

సమావేశంలో కర్లపాలెం ఎఒ సుమంత్ కుమార్

ప్రజాశక్తి - అద్దంకి

వరిలో సుడి దోమ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. మండలంలోని ధర్మవరం, శంఖవరప్పాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వరిలో ప్రస్తుతం సుడి దోమ కనిపిస్తున్నదని అన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు తెలిపారు. దుబ్బుకు ఈనిక దశలో 20నుండి 25దోమలు గమనించినప్పుడు వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. వేపనూనె 1500 పిపిఎం లీట రు నీటికి 5ఎంఎల్ కలిపి పిచికారీ చేసుకోవాలని తెలిపారు.

యద్దనపూడి : మండలంలోని పోలూరి గ్రామంలో పొగాకు బదులు ప్రత్యన్నాయ పంటల సాగుపై రైతులకు మంగళవారం అవగాహన కల్పించారు. సమావేశంలో ఎఒ ఎన్ మేరిమ్మ మాట్లాడుతూ పొగాకు బదులు శనగ, మొక్క జొన్న, మినుము పంటలు సాగు చేయాలని సూచించారు. పొగాకు వాడకం అనారోగ్య సమస్యలు వస్తున్నాయని అన్నారు. పొగాకు సాగు పెరిగి ధర తగ్గి రైతులు నష్టాల చూడాల్సి వస్తుందని అన్నారు. రైతులు పొగాకు సాగు తగ్గించి ఇతర పంటలు సాగు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సీతయ్య, రైతులు పాల్గొన్నారు.

పర్చూరు : నూతలపాడు రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. రైతులకు భూసార పరీక్షల ఉపయోగాలను వివరించి పరీక్షల కార్డులు పంపిణీ చేశారు. రైతులకు ట్రైకోడర్మ శిలీంధ్ర నాశిని వలన కలిగే ఉపయోగాలు వివరించారు. ప్రభుత్వం రబీ సీజన్‌లో అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం నూతన విధి విధానాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఎఒ వై శ్రీకాంత్, నూతలపాడు రైతు సేవ సిబ్బంది సిహెచ్ మధుమోహన్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మార్కెట్ యార్డు తరపున లక్ష్మణరావు, ఎఒ రామ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

అమృతలూరులో వరి పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

కారంచేడు : రైతులు పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకోవాలని ఎఒ సుధీర్ బాబు సూచించారు. మండలంలోని కారంచేడు, కుంకలమర్రు గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ఎఒ కె సుధీర్ బాబు మాట్లాడుతూ రైతులు పొగాకు ధర ఎక్కువగా ఉన్నదని పొగాకు వైపు మొగ్గు చూపుతున్నారని, ఫలితంగా పొగాకు వలన అనేక వ్యాధులు వస్తాయని తెలిపారు. పంట ఎక్కువ పండితే ధర పతనమయ్యే అవకాశం ఉన్నదని అన్నారు. పొగాకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, శనగ పంటలు వేసుకోవాలని సూచించారు. కుంకులమర్రులో రైతులు శనగ విత్తన శుద్ధి చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ సిబ్బంది నారాయణ, విఎఎ లలిత భవాని, జ్యోతి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శిరీష పాల్గొన్నారు.

అమృతలూరు : మండలంలోని పెదపూడిలో వ్యవసాయ శాస్త్రవేత్తలు మంగళవారం పర్యటించి వరి పైరు పరిశీలించారు. పొలాల్లో తాలు కంకులు ఏర్పడుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో పరిశీలించి పైరు చిగురు తగిలే దశలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న సమయంలో కంకినల్లి ఆశించడానికి అవకాశం ఉందని చెప్పారు. నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. స్పైరో మెఫిసిన్ లేదా ప్రాపర్ గైట్ 100 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలని సూచించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు బి కృష్ణవేణి, పి మధువాణి, కామాక్షి, బాపట్ల ఎడిఎ లక్ష్మీ, సయ్యద్ అక్తార్ హుస్సేన్, ఎఒ ఉయ్యూరు లోకేశ్వరి, ఎఇఒ శ్రీకాంత్ పాల్గొన్నారు.

చెరుకుపల్లి : మండలంలోని కావూరు, ఆరుంబాక, తుమ్మలపాలెం గ్రామాల పరిధిలో వరి పైరులో తాలు కంకులు ఏర్పడడంతో వ్యవసాయ శాస్త్రవేత్తలు మంగళ వారం పరిశీలించారు. నివారణ చర్యలను వ్యవసాయ ప్రధాన శాస్త్రవేత్త బి కృష్ణవేణి రైతులకు వివరించారు. లేత దశలో ఉన్న పైరులో కంకి నల్లి నుండి రక్షించుకొనుటకు ఎకరాకు 400ఎంఎల్ ప్రొఫెనోపాస్ లేదా 100ఎంఎల్ ప్రాపర్ గైటు లేదా 100ఎంఎల్ స్పైరో మెఫిసిన్ వాడాలని సూచించారు. కార్యక్రమంలో ఎడిఎ సయ్యద్ అక్తర్ హుస్సేన్, శాస్త్రవేత్తలు పి మధువాణి, ఎన్ కామాక్షి, బి కృష్ణవేణి, ఎఒ టి బాలాజీ గంగాధర్ పాల్గొన్నారు.

కర్లపాలెం : మండలంలోని పెద పులుగు వారిపాలెం, తుమ్మలపల్లి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ సుమంత్‌కుమార్ మాట్లాడారు. వరి చిరుపొట్ట దశలో ఉన్నందున నత్రజని ఎరువుతో పాటుగా పొటాష్ ఎకరాకు 20కేజీల చొప్పున తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు. తద్వారా గింజ నాణ్యత, దిగుబడులు పెరుగుతాయని సూచించారు. కార్యక్రమంలో ఎఇఒ భాగ్యలక్ష్మి, విఎఎ లివింగ్‌స్టన్, శివప్రసాద్ పాల్గొన్నారు.

పంగులూరు : సాంకేతిక పద్ధతులు అవలంబించడం ద్వారా అతి తక్కువ ఖర్చుతో అధిక ఫల సాయం సాధించి ఆర్థిక అభివృద్ధి సాధించగలరని ఎఒ కెవి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని అలవలపాడు, జాగర్లమూడి వారిపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మొక్కజొన్న, మినుము పంటలు పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ రైతులు సాగు విధానంలో ఆధునిక పద్ధతులు అవలంబించాలని సూచించారు. ఎఒ డి సుబ్బారెడ్డి మాట్లాడుతు రబీ కాలం నుండి రైతులు సాగుచేసిన పంటలకు పంటల భీమా మీ సేవ లోగాని, సచివాలయం లోగాని చేయించాలని చెప్పారు. శెనగకు రూ.54, మొక్కజొన్నకు రూ.105, వరికి రూ.126 చెల్లించి పంటల భీమా చేయించుకోవాలని సూచించారు. సమావేశంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది ఫిలిప్, ఢిల్లీ, ఎఇఒ ప్రభాకరరావు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పతకాలు సాధించిన విద్యార్థులు

జాతీయ స్థాయి కబడ్డీకి ఎంపిక

ప్రజాశక్తి - బాపట్ల

పిట్టలవాని పాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో ఈనెల 9 నుండి 11 వరకు జరిగిన అంతర జిల్లాల కబడ్డీ పోటీల్లో మున్సిపల్ హై స్కూల్ విద్యార్థులు ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో 3వ స్థానం సాధించినట్లు పిడి కత్తి శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. జాతీయ కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులను హెచ్ఎం రాజశ్రీ, సీనియర్ క్రీడాకారులు మంతెన సుబ్బరాజు, సాంబశివరావు, నాగులు అభినందించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారం అందజేత

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని ఆంధ్రరత్న మున్సిపల్ ఉన్నత పాఠశాల భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న పవని భానుచంద్ర మూర్తి, ఈపూరుపాలెం బాలికోన్నత పాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయురాలు గోనెళ్ల శేషవరలక్ష్మి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేష్ చేతుల మీదుగా అందుకున్నారు. జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా విజయవాడలోని ఏ కన్వెన్షన్ హాలులో జరిగిన రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ పురస్కార సభ నిర్వహించారు. వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, గనుల శాఖా మంత్రి కొల్లు రవీంద్ర సమక్షంలో పురస్కారం అందుకున్నారు. ఉత్తమ ఉపాధ్యాయులకు ఇచ్చే పురస్కారాల ప్రదానోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించి మెరిట్, సర్టిఫికెట్, మెడల్, జ్ఞాపిక, రూ.20వేల నగదు బహుమతి అందజేశారు. అవార్డులు అందుకున్న ఉపాధ్యాయులను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, బంధువులు అభినందించారు.

సిఎంచే పురస్కారం అందుకుంటున్న భాను

పురస్కారం అందుకుంటున్న గోనెళ్ల శేషవరలక్ష్మి

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - సంతమాగులూరు

ఈనెల 14 నుండి 20 వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్నట్లు గ్రంథ పాలకుడు బాదం విజయ భాస్కరరెడ్డి తెలిపారు. ప్రతిరోజు విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20న వారోత్సవాల ముగింపు సందర్భంగా విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని తెలిపారు.

అద్దంకి : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఈనెల 14 నుండి 20 వరకు విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రంథ పాలకుడు సుగుణరావు తెలిపారు.

కొల్లూరు : ఈనెల 14 నుండి 20వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథ పాలకులు తెలిపారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, దేశభక్తి గేయాలు, చిత్ర లేఖనం, రంగవల్లుల పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

పంగులూరు : ఈనెల 14నుండి 20వరకు 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జయప్రదం చేయాలని గ్రంథ పాలకుడు కనుమూరి సంజయ్ బాబు కోరారు.

కర్లపాలెం : ఈనెల 14నుంచి 20వరకు గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతాయని అధికారిని టివి రవణమ్మ తెలిపారు. విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతి ప్రధానం చేయనున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న చేనేత నాయకులు బాలాజీ

చేనేతలకు మొండిచేయి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

బడ్జెట్ సమావేశాల్లో ఆర్థిక మంత్రి పైయావుల కేశవులు ప్రవేశపెట్టిన రూ.2.94లక్షల కోట్ల బడ్జెట్లో చేనేత పరిశ్రమకు నిధులు కేటాయించక పోవడం అన్యాయమని ఎపి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ అన్నారు. స్థానిక మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వస్తే చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి పరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తామని ఎన్నికల్లో వాగ్దానాలు చేసి అధికారానికి వచ్చిన తర్వాత బడ్జెట్లో ఒక్క రూపాయి నిధులు కేటాయించిన దాఖలాలు కనిపించడం లేదని అన్నారు. చేనేతకు రూ.2వేల కోట్లు కేటాయించి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామకోటేశ్వరరావు, కె వీర మోహనరావు, బండారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగాంజనేయులు, బాలాజీ

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి - రేపల్లె

పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు పి నాగాంజనేయులు అన్నారు. స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సమావేశం సిరంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. మున్సిపల్ కార్మికులు సమస్యల పరిష్కారం కోసం సంఘటితంగా పోరాడాలని కోరారు. సమావేశంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు చొక్కాకుల శివశంకర్, నాగరాజు, వేణు, రామకృష్ణ, అనురాధ, శాంత కుమారి పాల్గొన్నారు.

అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బొమ్మిడి

ప్రజాశక్తి - నిజాంపట్నం

బొమ్మిడి రామకృష్ణ

అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా బొమ్మిడి రామకృష్ణ నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ప్రకటన విడుదల చేసింది. ఆయన ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని మంత్రి అనగాని సత్యప్రసాద్ సారథ్యంలో తెలుగుదేశం విజయానికి కష్టపడి పని చేశారని టిడిపి నాయకులు పేర్కొన్నారు. బొమ్మిడి రామకృష్ణకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

నేడు వైసిపి విస్తృత సమావేశం

ప్రజాశక్తి - రేపల్లె

డాక్టర్ ఈవూరు గణేష్

మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని ఎంసిఎ ఫంక్షన్ హాలులో కార్యకర్తలు, నాయకుల విస్తృత స్థాయి సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు వైసిపి ఇన్చార్జ్ డాక్టర్ ఈవూరు గణేష్ తెలిపారు. వివిధ స్థాయిలో ఉన్న వైసిపి కార్యకర్తలు, నుబంధ సంఘాల నాయకులు హాజరు కావాలని కోరారు. సమావేశానికి మాజీ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున హాజరవుతారని తెలిపారు.

ఐలవరం రహదారి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - భట్టిప్రోలు

మండలంలోని ఐలవరం ప్రధాన రహదారి ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా కూటమి ప్రభుత్వ పాలనలో ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి సోమవారం శ్రీకారం చుట్టారు. గత నెలలో రోడ్డు నిర్మాణానికి శాసన సభ్యులు నక్క ఆనందబాబు శంకుస్థాపన చేశారు. దీంతో రహదారి నిర్మాణాన్ని కాంట్రాక్టు తీసుకున్న గుత్తేదారు రహదారి ఏర్పాటుకు పనులు ప్రారంభించారు. రహదారి అభివృద్ధికి గ్రామస్తులు వెయ్యి కళ్లతో చూస్తున్నారు. గత 10ఏళ్లకుపైగా పెద్ద పెద్ద గుంటలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారిన రహదారి ఎప్పుడు పూర్తవుతుందని ఎదురు చూస్తున్నారు.

అధికారి నిర్వాహకంతో ఆలస్యమైన పనులు

రహదారి నిర్మాణానికి ఉపాధి హామీ పథకం నుండి రూ.50లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో జెడ్‌పి ఉన్నత పాఠశాల నుండి చిన్న కాలువ వంతెన వరకు 15అడుగుల రోడ్డులో ఏర్పాటు చేయాలని మొదటి నుండి నాయకులు కోరుతున్నారు. ఆ మేరకు ముందుగానే కొలతలు కొలిచి అంచనాలు రూపొందించి ఉన్నతాధికారులకు నివేదించారు. కానీ భట్టిప్రోలు పంచాయతీరాజ్ ఎఈ నిర్వహకంతో ఉన్నత పాఠశాల నుండి సచివాలయం వరకు 15 అడుగులు, అక్కడ

ఐలవరంలో ప్రారంభమైన రహదారి పనులు

నుండి చిన్న కాలువ వంచన వరకు 12అడుగుల రోడ్డు నిర్మిస్తే ఎఈ అంచనాలు రూపొందించడంతో నాయకులు రహదారి నిర్మాణానికి నిరాకరించారు. ముందుగా ఇచ్చిన అంచనా కాదని ఎఈ 12అడుగులు రోడ్డు వేసే విధంగా ఏర్పాటు చేయడమని పనులు ప్రారంభించడానికి వచ్చిన కూలీలను 15 అడుగుల రోడ్డు అంచనాలు మార్పు చేసేవరకు రహదారిని చేపట్ట రాదని గత పది రోజుల క్రితం నాయకులు పట్టుబట్టి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో చేసేదేమీ లేక ఎఈ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మరోసారి అంచనాలు తయాలని కోరారు. దీంతో 15 అడుగుల వెడల్పు రోడ్డు పనులు ప్రారంభించక తప్పలేదు. దీంతో సోమవారం నుండి గుత్తేదారు పనులు ప్రారంభించారు.

గ్రామాల సమగ్ర ఆర్థికాభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి - బాపట్ల

గ్రామాల సమగ్ర అభివృద్దే లక్ష్యంగా పంచాయతీ కార్యదర్శులు కృషి చేయాలని ఎంపిడిఒ బాబురావు అన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల, పంచాయితీల అభివృద్ధికి ప్రణాళిక తయారు చేయడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆర్థిక సామాజిక అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈఒ పిఆర్ అండ్ ఆర్‌డి పులి శరత్ బాబు, ఎంఇఓ నిరంజన్, ఇటిసి ప్రతినిధి గంగవరపు కెజియా, డిపిఆర్సి ఎపిడి జె శ్రీనివాస్, కె లావణ్య, జున్ను మరియమ్మ, షేక్ కరిముల్లా, పవన్ కుమార్, జ్యోతి పాల్గొన్నారు.

సంతమాగులూరు : ఈ నెల 14న ప్రజా ప్రణాళికా ఉద్యమం 2025-26 సంవత్సరంకు పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (జిపిడిపి), మండల పరిషత్ అభివృద్ధి ప్రణాళిక (బిపిడిపి) సమగ్ర కార్యాచరణ ప్రణాళిక తయారు చేసేందుకు మార్గదర్శకాలు సూచిస్తూ శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపిడిఒ జ్యోతిర్మయి తెలిపారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ బాబురావు

వికలాంగుడికి వీల్‌చైర్ బహూకరణ

ప్రజాశక్తి - చిన్నగంజాం

మండలంలోని గోనపూడికి చెందిన భీమవరపు మాధవికి ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉననారు. వారిలో కుమారుడు భీమవరపు మణిదీప్ వికలాంగుడు. తను కదల లేని స్థితిలో ఉన్నాడని, కనీసం ఆకలేస్తే అన్నమని కూడా అడగలేడని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. వేలి ముద్రలు పడకపోవటంతో తనకి ప్రభుత్వం ద్వారా పింఛన్ అందటం లేదని తెలిపారు. ఇలాంటి మానసిక వికలాంగుల పిల్లలు పుట్టడం చూసి భర్త ఇంటిని వదిలి వెళ్ళిపోయాడని, తాను ఒంటరిగా ఇళ్లల్లో పని చేస్తూ కుటుంబం పోషిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడికెళ్ళినా కుమారుడిని మోసుకుని వెళ్లటంతో వెన్నుపూస దెబ్బతిని తన పరిస్థితి ఇబ్బందిగా ఉందని, తన దీన పరిస్థితి తెలుసుకున్న సూర్యా శ్రీ ట్రస్ట్ సెక్రటరీ ఎస్‌కె సర్దార్ భాష దాతలు, ప్రవాస భారతీయులైన శివాజిరెడ్డి, నిర్మల సహకారంతో రూ.32వేల వీల్ చైరు అందజేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో ఆ తల్లికి ప్రతినెలా రూ.5వేలు పింఛన్ అందజేస్తున్నట్లు షేక్ సర్దార్ భాష తెలిపారు.

వికలాంగుడికి సాయం అందజేస్తున్న సర్దార్‌బాషా

గ్లోబల్ ఫిజియోథెరపీ క్లినిక్ ప్రారంభం

ప్రజాశక్తి - చీరాల

ఫిజియోథెరపీతో అవయవాల పనితీరు త్వరగా మెరుగు పడుతుందని ప్రముఖ వైద్యులు, లాప్రోస్కోపీ సర్జన్ డాక్టర్ బాలాజీ అన్నారు. పట్టణంలోని హారిస్‌పేటలో డాక్టర్ జాన్ ఆగస్టిన్ నూతనంగా ఏర్పాటు చేసిన గ్లోబల్ ఫిజియోథెరపీ క్లినిక్ డాక్టర్ బాలాజీ, శ్రీ కామాక్షి హాస్పిటల్ ఎండి డాక్టర్ తాడివలస దేవరాజు ప్రారంభించారు. ఫిజియోథెరపీ వైద్యులు డాక్టర్ జాన్ ఆగష్టిన్ మాట్లాడుతూ ఆదునిక ఫిజియోథెరపీ పరికరాలతో పేదలందరికీ వైద్య సేవలు అందిస్తామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ విక్టర్‌పాల్, జాన్‌శామ్యూల్, బుజ్జి పాస్టర్, విలియమ్స్, డేటా జోషప్ పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ క్లినిక్ ప్రారంభిస్తున్న డాక్టర్ బాలాజీ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఒ వీరాంజనేయులు

సంపూర్ణ అక్షరాస్యత సాధించాలి

ప్రజాశక్తి - పంగులూరు

సంపూర్ణ అక్షరాస్యత సాధించడంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పంగులూరు మండలం ముందుందని, ఇప్పుడు కూడా సంపూర్ణ అక్షరాస్యత సాధించడంలో రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఎంఇఒ జి వీరాంజనేయులు అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్యక్రమమైన ఉల్లాస్‌లో భాగంగా ఎంఆర్‌సి భవనంలో విఒఎలకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అక్షర దీక్ష, అక్షర ప్రకాశం వంటి అనేక కార్యక్రమాల్లో నిరక్షరాస్యులు చదువుకున్నారని అన్నారు. అక్షరాస్యత శాతం జిల్లాకే ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. నిరక్షరాస్యుల చేత అక్షరాలు గుర్తించడం, చదవటం, రాయటం, సంతకం చేయటం వరకు నేర్పించాలని కోరారు. ఎపిఎం జ్యోతి ప్రసాద్ మాట్లాడుతూ మండలంలో 690మంది నిరక్షరాశులను గుర్తించినట్లు తెలిపారు. వీరిని అక్షరాస్యులుగా చేయటమే తమ కర్తవ్యమని చెప్పారు. కార్యక్రమంలో సిసిలు, విఒఎలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివరాలు వెల్లడిస్తున్న వనమ రామకృష్ణరావు

నేడు వెయిట్ లిఫ్టింగ్ టీమ్ ఎంపిక

ప్రజాశక్తి - వేటపాలెం

స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ కాలేజీలో కాకినాడ జెఎన్‌టియు వెయిట్ లిఫ్టింగ్ స్త్రీ, పురుష ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ యూనివర్శిటీ టీం సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు సెయింట్ ఆన్స్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఎంపికలు బుధవారం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కె జగదీష్ బాబు తెలిపారు. కాకినాడ జెఎన్‌టియు పరిధిలోని విద్యార్థులు అర్హులని తెలిపారు. క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేస్తున్నట్లు స్పోర్ట్స్ కౌన్సిల్ మెంబర్ అన్నం శ్రీనివాసరావు తెలిపారు.

పరీక్ష ఫీజు చెల్లిస్తున్న శ్యాంసుందర్

పరీక్ష ఫీజు చెల్లింపు

ప్రజాశక్తి - మేదరమెట్ల

రవ్వవరపు ఎడ్యుకేషన్ అకాడమీ ఆధ్వర్యంలో మేదరమెట్ల జెడ్‌పి ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు 10మందికి పరీక్ష ఫీజును పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి అంజయ్యకు చెల్లించారు. అకాడమీ చైర్మన్ రవ్వవరపు శ్యాంసుందర్, మువ్వా నారాయణ, 10వ తరగతి విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

కనిగిరిలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ఇండస్ట్రీ

- రిలయన్స్‌తో కుదిరిన ఒప్పందం
- ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి చొరవతో నిమ్జ్ ప్రాంతంలో ఇండస్ట్రీస్ రాక

ప్రజాశక్తి-కనిగిరి

శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరవతో కనిగిరి ప్రాంతంలో కంప్రెస్డ్ బయో గ్యాస్ ఇండస్ట్రీ ఏర్పాటుకు రిలయన్స్ సంస్థతో ఒప్పందం కుదిరింది. నిమ్జ్ కారిడార్ లో ఇండస్ట్రీ ఏర్పాటుకు రిలయన్స్ సంస్థ ముందుకొచ్చింది. దీంతో ఎమ్మెల్యే ఉగ్ర సిఎం చంద్రబాబునాయుడును ఉమ్మడి ప్రకాశం జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే నిమ్జ్ ప్రాంతంలో డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేసేందుకు రిటైర్డ్ కల్నల్ జయరావు బృందం పర్యటించి పరిశీలించడం జరిగిందన్నారు. కనిగిరి ప్రాంతంలో ఇండస్ట్రీస్ ఏర్పాటు జరిగితే వలసలు నివారించబడతాయని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ.394.50 కోట్లు కేటాయించినందుకు కూడా చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఏఆర్ సిబ్బంది

సమస్యల పరిష్కారమే లక్ష్యం

- పోలీస్ శాఖ ప్రతిష్ట పెరిగేలా పనితీరు
- ఎస్‌పి ఏఆర్ దామోదర్

మాట్లాడుతున్న ఎస్‌పి దామోదర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పోలీసు సంక్షేమంలో భాగంగా జిల్లాలోని ఏ.ఆర్ సిబ్బంది సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎస్‌పి ఏఆర్ దామోదర్ తెలిపారు. జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో ఏఆర్ సిబ్బంది సమస్యలపై ఆయన "దర్బార్" కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ దర్బార్‌లో క్యాజువల్ లీవు, ట్రాన్స్‌ఫర్స్, టిఎలు, అలవెన్సులు, ఎఆర్, స్పెషల్ పార్టీ పోలీసుల బందోబస్తులు, జిపిఎఫ్ లోన్, మెడికల్ బిల్లులు, సినియార్టీ లిస్టు మరియు ప్రమోషన్ వంటి సమస్యలపై జిల్లా ఎస్‌పికి సిబ్బంది విన్నవించుకున్నారు. ఆయన వారి సమస్యలను విని, వారికి తగిన పరిష్కారం చూపుతానని సిబ్బందికి భరోసా కల్పించారు. ఆయా సమస్యలపై సంబంధిత అధికారులతో జిల్లా ఎస్‌పి మాట్లాడి, ఆ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఎఆర్ పోలీసుల సాధక బాధలు తెలుసుకోవడానికే ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని, పోలీసు వ్యవస్థకు ఏఆర్ సిబ్బంది ఎన్నెముక వంటిదన్నారు. ఏదైనా లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తినప్పుడు ఎఆర్ సిబ్బంది చాలా కీలకమని అందరూ ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండాలన్నారు. బందోబస్త్, ఎస్కార్ట్ విధులపై చాలా అప్రమత్తంగా వ్యవహరించాలని, ఏఆర్ సిబ్బంది శారీరకంగా, మానసికంగా దఢంగా ఉండాలన్నారు. మంచి ఆహారపు అలవాట్లు, వ్యాయామాలు అలవరచుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, సమయం దొరికినప్పుడు కుటుంబంతో గడపాలని సూచించారు. ఏఆర్ పోలీసు సిబ్బంది క్రమశిక్షణకు మారు పేరుగా ఉండాలన్నారు. విధులు పట్ల నిర్లక్ష్యం వహించినా, పోలీస్ శాఖ ప్రతిష్టకు కళంకం తెచ్చే విధంగా సిబ్బంది వ్యవహరించినా వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ హెడ్ కానిస్టేబుళ్ళు చలపతిరావు, విజయ్ కష్ణ మరియు కానిస్టేబుల్ చిన్న మస్తాన్ సోమవారం వివిధ కారణాలతో మరణించడం చాలా బాధాకరమైన విషయమన్నారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటింపజేశారు. వారి కుటుంబాలకు పోలీస్ శాఖ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్‌పి అశోక్‌బాబు, ఆర్‌ఐలు రమేష్ కష్ణన్, రమణా రెడ్డి, సీతారామరెడ్డి ఏఆర్ ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడలూ ముఖ్యమే..

జేసీ ఆర్.గోపాలకృష్ణ

మాట్లాడుతున్న జేసీ ఆర్.గోపాలకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

విద్యార్థులకు చదువులతో పాటు క్రీడలు కూడా ఒక భాగం కావాలని సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ తెలిపారు. మంగళవారం ఒంగోలు కేంద్రీయ విద్యాలయంలో జరిగిన 17వ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో జెసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత సంయుక్త కలెక్టర్ క్రీడా పతాకావిష్కరణ చేశారు. ఫ్లాగ్‌మార్చ్ తిలకించి క్రీడాకారుల నుంచి గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోటీలకు హాజరైన బాలబాలికల చేత ప్రతిజ్ఞ చేయించి అనంతరం పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో క్రీడలు-నాయకత్వం, జవాబుదారీతనం, సహనం, ఆత్మ విశ్వాసం, జట్టుకషి వంటి జీవన నైపుణ్యాలు నేర్పించడంలో ఎంతగానో దోహదపడతామని పేర్కొన్నారు. క్రీడలకు, క్రీడాకారులకు గొప్ప భవిష్యత్తు ఉందని, ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు ఉద్యోగ నియామకాల్లో ఇస్తున్న రిజర్వేషన్‌ను రెండు నుంచి మూడు శాతానికి పెంచిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.సురేష్ కుమార్, యుబిఐ మేనేజర్ ప్రసాద్ సాహు, స్టేప్ మేనేజర్ శ్రీమన్నారాయణ, ఒంగోలు కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ కె.మనీష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శివరాం, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సూర్య ప్రకాశరావు, కేంద్రీయ విద్యాలయ అధ్యాపకులు పాల్గొన్నారు.

జిల్లాలో సాగు విస్తీర్ణం పెంచాలి..

కలెక్టర్ వెంకటమురళి

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో పంటల సాగు విస్తీర్ణం, ఉత్పత్తుల ఆదాయం మరింత పెరగాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి సమీక్షించిన అంశాల పురోగతిపై వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో సమావేశమయ్యారు. ప్రకతి వ్యవసాయం బాపట్ల జిల్లాలో మరింత విస్తరింప చేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. ప్రకతి వ్యవసాయంపై రైతులు మక్కువ చూపేలా అవగాహన కల్పించాలన్నారు. తద్వారా రైతులకు, ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. ప్రోటీన్ రైస్ ఉత్పత్తిని పెంచేలా చూడాలన్నారు. చిరుధాన్యాల సాగు ప్రతి మండలంలో ప్రారంభమయ్యేలా వ్యవసాయాధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రైతులు పండించిన పంటలకు మంచి ధరలు లభించేలా ఆన్ లైన్ మార్కెటింగ్ విధానం అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ధాన్యం సేకరణలో ఇతరుల జోక్యం ఉంటే సహించేది లేదని హెచ్చరించారు. ఆవులు, గేదెల ఉత్పత్తికి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకొని జిల్లాలో పశు సంపద పెరుగుదలకు పశు వైద్యులు కృషి చేయాలన్నారు. కల్తీ పాల విక్రయాలను అరికట్టాలన్నారు. పాలు రవాణా చేసే ప్రాంతాలలో ఆకస్మిక తనిఖీలతో నమూనాలు సేకరించి పరీక్షలు చేయాలన్నారు.

సముద్ర తీరం వెంబడి పెరిగే మొక్కలను ఎంపిక చేసి ఉపాధి హామీ పథకం అనుసంధానం ద్వారా నాటాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. బాపట్ల జిల్లా తీర ప్రాంతంలో ఈ ప్రక్రియ 15 రోజుల్లో పూర్తి చేయాలన్నారు. గుంతల రహిత రహదారుల నిర్మాణం కోసం జిల్లాకు రూ.17.32 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. జిల్లాలో 337 కిలోమీటర్ల మేర 67 రహదారుల మరమ్మతు పనులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ వైద్యశాలలకు ధీటుగా ప్రభుత్వ వైద్యశాలలను నడపడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చెప్పారు.

ఈ సందర్భంగా కేన్సర్ నివారణపై రూపొందించిన ప్రచార గోడ పత్రాలను కలెక్టర్ విడుదల చేశారు. ముఖ్యంగా అంబులెన్స్ సేవలు ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. వైద్యశాలల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ముఖ్యంగా తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం మెరుగుపరచాలన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. యువతలో రక్తహీనత నివారించాలన్నారు. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి కౌమారదశ బాలికలకు పరీక్షల నిర్వహించాలన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా అరికట్టాలన్నారు. సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పిసిపిఎన్‌డిటి చట్టం అమలుకు చర్యలు

అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ (పీసిపీఎన్‌డిటి) చట్టం అమలుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన లింగ నిర్ధారణ నిషేధ చట్టం-1994 అమలుపై జిల్లాస్థాయి మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ సలహా కమిటీ సమావేశం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్ట రీత్యా నేరమని, అటువంటి పరీక్షలు చేసిన వారిపై, చేయించుకున్న వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. చట్టంలో అనుమతులు పొందిన స్కానింగ్ సెంటర్స్ ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహిస్తున్నారా, లేదా అనేది తరచూ తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనుమతి పొందిన స్కానింగ్ సెంటర్స్ తిరిగి నిబంధనల ప్రకారం రెన్యువల్ చేసుకొనుచున్నారా.? లేదా.? అనేది క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. స్కానింగ్ సెంటర్స్ అనుమతుల్లో భాగంగా ఈ సమావేశంలో 7 కొత్త దరఖాస్తులను, 2 రెన్యూవల్ దరఖాస్తులను ఆమోదించగా, 2 దరఖాస్తులను తిరస్కరించారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్.సురేష్ కుమార్, డాక్టర్ నాగార్జున, సిఐ ప్రభాకర్, ఎన్‌జిఐ సార్డ్ జిల్లా మేనేజర్ లక్ష్మి పాల్గొన్నారు.

ఆక్రమణలో జాతీయ రహదారి

- రోడ్డు ఆక్రమించి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం
- చెరువుకు నీళ్లు పోకుండా తూమును మూతేసిన వైనం
- రైతులు ఫిర్యాదు చేసినా పట్టించుకోని అధికార యంత్రాంగం

ఆక్రమణకు గురైన జాతీయ రహదారి

ప్రజాశక్తి-శింగరాయకొండ

పొలాలు, స్థలాల, చెరువులు కబ్జాలకు గురవుతున్న విషయం తెలిసిందే.. కానీ తాజాగా శింగరాయకొండ మండలంలో జాతీయ రహదారిని సైతం అక్రమార్కులు ఆక్రమించుకున్నారు. ఆ స్థలంలో ఏకంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేశారు. చెరువుకు వెళ్లాల్సిన నీటిని సైతం పోనివ్వకుండా కాలువలపై మట్టిని తోలి నీరుని వెళ్లనీయకుండా ఆపారు. రైతులు గగ్గోలు పెట్టినా అధికార యంత్రాంగానికి చలనం లేదు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాం నుంచి ఇది కొనసాగుతున్నప్పటికీ ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వంలోనూ అదే రీతిలో జరుగుతోంది.

ప్రస్తుతం శింగరాయకొండ నుంచి కందుకూరు పామూరు మీదుగా మైదుకూరుకు బైపాస్ రోడ్డు నిర్మాణం జరుగుతోంది. శింగరాయకొండ కందుకూరు మధ్య ఈ పనులు పూర్తయ్యాయి. పనులు పూర్తయిన వెంటనే శింగరాయకొండ కనుమల్ల చెరువు దగ్గరలో ఉన్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి నుంచి కనుమల్ల చెరువు వరకు వర్షపు నీరు పోయేందుకు కాలువ నిర్మాణం గతంలో జరిగి ఉంది. ఆ కాలువ నిర్మాణాన్ని సైతం పూడ్చివేసి ప్రస్తుతం అక్కడ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న రియల్టర్లు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలు చేపట్టి కనుమల్ల చెరువుకు వెళ్లాల్సిన సాగునీటిని సైతం అడ్డుకునే విధంగా నిర్మాణాలు చేపట్టారు. ఇది ఒకెత్తయితే మరొక ఆశ్చర్యకరమైన అంశం ఏమిటంటే ఆ స్థలమంతా కందుకూరు వైపు వెళ్లే జాతీయ రహదారి పరిధిలో ఉన్నప్పటికీ ఆ జాతీయ రహదారి స్థలాన్ని సైతం ఆక్రమించారు. ఓ పక్క కనుమల్ల చెరువుకు సంబంధించి ఆక్రమణలకు గురవుతుందని ఇరిగేషన్ శాఖ అధికారులకు కనుమళ్ల రైతులు ఫిర్యాదు చేసినా.. అధికారులు కన్నెత్తి చూసే పరిస్థితి లేదు. ఇక జాతీయ రహదారి ఆక్రమణకు గురవుతుందని ఎన్నోసార్లు ఇటు రెవెన్యూ అధికారులకు, అటు గ్రామ పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వాళ్లు పట్టించుకోకపోగా జాతీయ రహదారికి సంబంధించిన అధికారులు కూడా పట్టించుకోకపోవడం విశేషం. జాతీయ రహదారి సైతం ఆక్రమణకు గురవటంతో అక్కడ మలుపులు తిరిగే ప్రాంతంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గ్రామపంచాయతీ అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎలా అనుమతులు ఇచ్చారో అర్థంకాని పరిస్థితి. ఆ అనుమతులు ఇవ్వడానికి భారీ మొత్తం చేతులు మారిందనే విమర్శలున్నాయి. కనుమళ్ల చెరువుకి నీరు సరఫరా అయ్యే కాలువలు సైతం మూతేశారు. అధికార యంత్రాంగం దృష్టి పెట్టి జాతీయ రహదాదరిపై ఆక్రమణలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

నీరు పోయే వీలులేక నిలిచిపోయిన వైనం